నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
ఆదివారం జులై 21, 2024
www.navatelangana.com

రుణమాఫీలో రైతులకు సహకరించాలి

అధికారులకు 'మార్నేని' ఆదేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రుణమాఫీ పథకంలో ఏ కారణం చేతనైనా రైతులకు రుణమాఫీ రానిపక్షంలో బ్యాంకు అధికారులు వెంటనే కారణాలు తెలుసుకొని పరిష్కరించి సహకరించాలని బ్యాంకు అధికారులకు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు ఆదేశించారు.



శనివారం వరంగల్ డీసీసీబీ కార్యాలయంలో సహకార సంఘాల అధికారులు, బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ రుణమాఫీ ద్వారా రైతులకు చేరిన డబ్బులను త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ అయ్యాక రైతుల నుంచి ఇతర అప్పుల కింద డబ్బులను తీసుకోవద్దన్నారు. రుణమాఫీ కాని రైతులు ఎవరైతే వున్నారో వారికి ఎందుకు పథకం వర్తించలేదో కారణాలు చెప్పి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు సిబ్బంది రైతులకు సహకరించాలన్నారు. రుణం మంజూరు చేసే క్రమంలో రైతులకు లబ్ది చేకూరే విధంగా సోషల్ సెక్యూరిటీ స్కీమ్ అయిన పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై నందు నమోదయ్యేలా చూడాలన్నారు. ఈ రుణమాఫీ ప్రక్రియ పూర్తిస్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషాశ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం మధు, స్రవంతి, కృష్ణమోహన్, గంప స్రవంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను అందచేసిన 'మార్నేని'

రుణమాఫీ పథకంలో భాగంగా నందనం సొసైటీ పరిధిలోని 41మంది రైతులకు రుణమాఫీకి సంబంధించిన రూ.25.86 లక్షల చెక్కులను రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మెన్ మార్నేని రవీందర్‌రావు అందచేశారు. శనివారం ఈ మేరకు నందనంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ వైస్ ఛైర్మెన్ చందర్‌రావు, సొసైటీ డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, పద్మ, ఎలేంద్ర, కుమార్, సంపత్‌రావు, బుచ్చిరెడ్డి, రైతులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు వేసవి శిక్షణ దోహదం

క్రికెటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ధనసరి సూర్య

ఎంఎల్ జయసింహా స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు మల్లంపల్లి క్రీడాకారుడి ఎంపిక

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు వేసవిలో క్రికెట్ శిక్షణ తరగతులను నిర్వహించింది. ఎంఎల్ జయసింహ స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కాంపిటీషన్లలో ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన శివాజీ అండర్-19 విభాగంలో ఎంపిక కావడం హర్షనీయమని క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు ధనసరి సూర్య అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంఎల్ జయసింహ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు 15మంది ఎంపిక కాగా అందులో ములుగు మండలానికి చెందిన గ్రామీణ ప్రాంత క్రీడాకారుడు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ములుగు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ఎన్నో శిక్ష తరగతులతో పాటు క్రీడా పోటీలను క్రీడాకారులకు అందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన గ్రామీణ ప్రాంత క్రీడాకారులు వెళ్లే విధంగా కృషి చేస్తామని సూర్య అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి (అనసూర్య) సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ క్రికెట్ అసోసియేషన్ నుండి క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు బండారుపల్లి ప్రాంతాంలో ప్రత్యేకమైన క్రీడా మైదానాన్ని కేటాయించడం పట్ల వారికి కతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి హైదారబాద్ క్రికెట్ అసోసియేషన్ సాయంతో వేసవి శిక్షణ తరగతులను క్రీడాకారులకు ఏర్పాటుకు దోహదపడిన ములుగు జిల్లా క్రికెట్ కోచ్ సందీప్ నేత్ర, అసోసియేషన్ సభ్యులకు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రీన్ ఫీల్డ్ హైవే కారణంగా తలెత్తిన రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు.



మండల కేంద్రంలోని పర్వతగిరి తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఏనుగల్లు, చింత నెక్కొండ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని, మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం అందించేలా చూస్తానని, రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆమె చెప్పారు. కాగా ఎకరానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించేలా చూడాలని రైతులు ఆమెను కోరారు. సమావేశంలో తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్, ఎం పీ ఓ పాక శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు రెవెన్యూ అధికారుల స్వాగతం

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ సందర్శనకు వచ్చిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి, డిప్యూటీ తహసిల్దార్ హారతి,ఆర్.ఐ మంద భారతి, సీనియర్ అసిస్టెంట్ బి. కస్నా, ఎంపీఎస్ ఓ శ్రవణ్, సర్వేయర్ శ్యామ్ లాల్, జూనియర్ అసిస్టెంట్లు వీరేష్, శంకర్, రమేష్ , చైతన్య నజ్మా , సుమతి, కంప్యూటర్ ఆపరేటర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేర చరిత్ర కలిగిన వారు సన్మార్గంలో నడవాలి

ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల పరిధిలో ఉన్న రౌడీ, సస్పెక్ట్, కేడి, డీసీ వంటి చరిత్ర కలిగిన వారు సన్మార్గంలో పయనించాలని, కొత్త కేసుల్లో తలదూర్చితే వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ హెచ్చరించారు.



నేర చరిత్ర కలిగిన వారిని శనివారం ములుగు పోలీస్ స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ వి శంకర్, ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద స్థలాల పరిశీలన

మండలంలోని మహమ్మద్ గౌస్‌పల్లి నుంచి ఇంచర్ల ఎర్రగట్టమ్మ వరకు అధికంగా ప్రమాదాలు జరిగే స్థలాలను డీఎస్పీ సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వ రావులతో కలిసి పరిశీలించారు. ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్స్, సైన్ బోర్డులు, సంబంధించిన శాఖల సమన్వయంతో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

నేడు 'నాకు నచ్చిన గురువు' పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ బాలసముద్రంలోని కరెంటు ఆఫీస్ సామ జగన్‌మోహన్ స్మారక భవన్‌లో నేడు (ఆదివారం) 'నాకు నచ్చిన గురువు' వ్యాస సంకలనం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ రేణ ఈశ్వర్ తెలిపారు. సినీ నటుడు,రచయిత తనికెళ్ల భరణి ఆశీస్సులతో డాక్టర్ మడత భాస్కర్ సంపాదకత్వంలో వెలువడుతున్న ఈ పుస్తకాన్ని లోక కవి అద్దెశ్రీ ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఈ గురుకులం వ్యవస్థాపకుడు ఆకెళ్ల రాఘవేంద్ర హాజరవుతారని పేర్కొన్నారు.

భారీ వర్షాలు, వరదలపై మంత్రి సీతక్క సమీక్ష

నవతెలంగాణ-ములుగు



ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా జిల్లాల కలెక్టర్లు, ములుగు కలెక్టర్‌తో గోదావరి వరద పరిస్థితి వివరాలు ఎప్పటికప్పుడు వివరాలను మంత్రి సీతక్క ఫోన్లో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వరదల పట్ల అధికారులను అప్రమత్తం ఉండాలని, గోదావరి సమీప గ్రామాలు, లోతట్టు ప్రాంతాల్లో అధికారులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాగులు ఉప్పొంగే ప్రాంతాల్లో పోలీసుల నిఘా వుంచాలని సూచించారు. గత అనుభవాల దష్టిలో ఇప్పటికే ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసిందన్నారు.ఇప్పటికే కంట్రోల్ రూం, పునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో భారీ వర్షాలు

భూపాలపల్లిలో నిలిచిపోయిన 7వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

రామన్నగూడెం వద్ద గోదావరి పరవళ్లు 12.13 మీటర్లు సమ్మక్క బ్యారేజీ

79.50 మీటర్ల నీటిమట్టం

బొగత వద్దకు 'నో' ఎంట్రీ..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం భారీ వర్షాలు కురిశాయి. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన నేపథ్యంలో 20, 21 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. ఉమ్మడి వరంగల్‌లోని వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వాజేడు మండలంలోని బొగత జలపాతం వద్దకు పర్యాటకులను అనుమతించడం లేదు. రామన్నగూడెం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి పెరిగింది.12.13 మీటర్ల మేరకు వరద ప్రవహిస్తుంది. తుపాకులగూడెం వద్ద సమ్మక్క బ్యారేజీ వద్ద గోదావరి నది నీటి ప్రవాహం 79.50 మీటర్ల మేరకు పెరిగింది. భూపాలపల్లిలో ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి వరద చేరి బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 7వేల మెట్రిక్ టన్నుల బొగ్గు వెలికితీత స్తంభించిపోయింది.

వరంగల్ వ్యాప్తంగా భారీ వర్షాలు

వరంగల్ జిల్లాలో 2.4 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఖిలావరంగల్, ఖానాపూర్ మండలాల్లో 2.8 సెంటిమీటర్లు, వరంగల్, నెక్కొండ, వర్ధన్నపేట, దుగ్గొండిలలో 2.6, గీసుగొండ, చెన్నారావుపేటలలో 2.5, నర్సంపేటలో 2.4, పర్వతగిరి, సంగెంలలో 2.3, నల్లబెల్లిలో 2.2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

హన్మకొండ జిల్లావ్యాప్తంగా వర్షాలు

హన్మకొండ జిల్లాలో 16.3 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో 11.1 మిల్లీమీటర్ల సాధారణ సగటు వర్షపాతానికిగాను 16.3 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. అత్యధికంగా జిల్లాలో ఆత్మకూరులో 2.4 సెంటిమీటర్లు, కమలాపూర్‌లో 2.4, దామెరలో 2.3, హసన్‌పర్తిలో 2.2, హన్మకొండలో 1.8, శాయంపేటలో 1.7, నడికూడ, పరకాలో 1.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. భీమదేవరపల్లి, వేలేరు మండలాల్లోనే సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

బొగత జలపాతానికి భారీ వరద

ములుగు జిల్లాలో 6మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కన్నాయిగూడెంలో 4.3 సెంటిమీటర్లు, తాడ్వాయిలో 3.2, వాజేడులో 2.6, వెంకటాపూర్‌లో 1.9, ఏటూర్‌నాగారంలో 1.9 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. వాజేడు మండలం బొగత జలపాతానికి ఎగువ ప్రాంతం నుండి భారీ వరద చేరుతుండడంతో పర్యాటకులను బొగత జలపాతం వద్దకు అనుమతించడం లేదు.

మహబూబాబాద్‌లో భారీ వర్షం

మహబూబాబాద్ జిల్లాలో 3.9 సెంటిమీటర్ల మేరకు సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా బయ్యారంలో 7.1, గార్లలో 6.0, డోర్నకల్‌లో 5.4, మరిపెడలో 5.2, మహబూబాబాద్‌లో 4.9, కురవిలో 4.8, చిన్నగూడూరులో 4.6, నర్సింహులపేటలో 3.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 16 మండలాల్లో వర్షపాతం నమోదు కావడం గమనార్హం. జనగామ జిల్లాలో సగటున 1.00 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో అత్యధికంగా పాలకుర్తిలో 1.9 సెంటిమీటర్లు, కొడకండ్లలో 1.5, చిల్పూర్, రఘునాధపల్లిలో 1.4, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1.3, లింగాలఘనపురంలో 1.1 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.



ఉదతంగా గోదావరి

మారుమూల గ్రామాల నుండి బాధితుల తరలింపు

ప్రమాదాన్ని అంచనా వేస్తున్న అధికారులు

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల తో గోదావరి ఉధతంగా ప్రవహిస్తుంది. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెరువుల నిండి కళకళ లాడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఎప్పటికప్పుడు వరద ఉధతి అంచనా వేస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏటూరునాగారం మండలంలో 12.3 మిల్లీమీటర్లు, మంగపేట 11.5 మిల్లీమీటర్లు, వాజేడు 26 మిల్లీమీటర్లు, వెంకటాపూర్ 14.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా కన్నాయి గూడెం మండల వ్యాప్తంగా 43.8 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమో దైనట్లు అధికారులు వెల్ల డించారు. ఇలా రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చతిస్గడ్ మహారాష్ట్రలు నుండి ఉపనదులు ఉప్పొంగి గోదావరిలో వరద అధిక మొత్తంలో చేరుతుంది. ఈ కారణంగా తుపాకుల గూడెం సమ్మక్క బ్యారేజ్ వద్ద గోదావరి శనివారం సాయంత్రం నాటికి 79. 2 0 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తుంది. అధికారులు శుక్రవారం మధ్యాహ్నం నుండి బ్యారేజీకున్న 59 గేట్లను ఎత్తివేయడంతో నీరు బ్యారేజ్ నుండి ఉరకలేస్తూ కింది ప్రాంతానికి ప్రవహిస్తుంది. దాంతో రామన్నగూడెం వద్ద గోదావరి గంట గంటకు పెరుగుతుంది .సాయంత్రం నాటికి 12.13 మీటర్ల చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరిక కు చేరువలో ప్రవహిస్తుంది. ఐటిడిఏ, జల వనరుల శాఖల అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ప్రవాహాన్ని అంచనా వేస్తూ ఉన్నత అధికారులకు సమాచారం అందిస్తున్నారు. వరద ప్రవాహం ఇంకా పెరిగే అవకాశాలు ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.



లోతట్టు ప్రాంతాల నుండి బాధితుల తరలింపు

మండలంలోని కొండాయి, ఎలిశెట్టి గ్రామాల సమీపంలో జంపన్న వాగు ఉదతంగా ప్రవహిస్తుంది. అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా మరపడవలను ఏర్పాటు చేశారు. కాగా శనివారం ఉదయం వేళ ఇద్దరు మహిళలు తీవ్ర అస్వస్థ గురికాగా వారిని ఎన్డీఆర్ఎఫ్ బందాలు ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ఎలిశెట్టిపల్లి సమీపంలో కూడా జంపన్న వాగు అదే వేగంతో ప్రవహిస్తూ ఉండడంతో ఇద్దరు గర్భిణీలు పురిటి నొప్పులతో బాధ పడుతుండగా పడవల సహాయంతో వారిని వాగు దాటించి ఆసుపత్రికి తరలించారు . ఎవరికి ఏ హాని జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

పట్టాలిచ్చి పక్కా గృహాలు ఇప్పించేందుకు కృషి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు పట్టాలిచ్చి, పక్కా గృహాలను నిర్మించేలాగున కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి గుడిసెవాసులకు హామినిచ్చారు. శనివారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హన్మకొండ నగరంలోని న్యూశాయంపేట కందులబండ ప్రాంతంలో పర్యటించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మూడేళ్ల క్రితం సర్వేనెంబర్ 579లో 7.18 ఎకరాల్లో 250మంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. వారం రోజుల క్రితం ఈ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఈ భూమి మాదేనని దౌర్జన్యంగా గుడిసెలను తొలగించి పరుషపదజాలంతో దూషిస్తూ సీపీఐ(ఎం) జెండా గద్దెను కూల్చివేశారు. శనివారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఈ ప్రాంతానికి వచ్చి గుడిసెవాసులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా వేలాది మందికి నివేశన స్థలాలు ఇప్పించిన చరిత్ర వుందన్నారు. ఆత్మస్థైర్యంతో ఆ పార్టీ అండతో భూమి దక్కేంతవరకు పోరాటం కొనసాగించాలని, సవాళ్లను అధిగమించి పార్టీ నేతృత్వంలో ప్రజలు విజయం సాధిస్తారన్నారు. పార్టీ జిల్లా కమిటీ, మండల కమిటీల నాయకత్వంలో సమరశీల పోరాటాల ద్వారా భూమిని సాధించుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్లు లేని పేద ప్రజలకు ఆ భూమిలో పట్టాలిచ్చి పక్కా గృహాలను నిర్మించి ఇచ్చేలాగున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి, జి. ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, భానునాయక్, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, తొట్టె మల్లేశం, కారు ఉపేందర్, బొట్ల కుమార్, మదన్, మురళి, విమల, ఉమ, స్వరూప, లక్ష్మీ, భారతి, రాజు, లలిత, 200 మంది గుడిసెవాసులు పాల్గొన్నారు.



ఎఫ్‌టీఎల్ పేరుతో ఇండ్లు కూల్చివేత

భద్రకాళి బండ్ ప్రాంత బాధితుల ఆందోళన

పట్టాభూముల్లో నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేత సరికాదని నిరసన

ఇరుకు నాలా వల్లనే కాలనీలలోకి మురుగు నీరు

నాలాను విస్తరించాలంటున్న కాలనీవాసులు

నవతెలంగాణ-వరంగల్

హంటర్ రోడ్డు నుండి భద్రకాళి బండ్ వరకు నాలా చిన్నగా ఉండడంతో భారీ వర్షం వచ్చినప్పుడు చెరువులోకి పోకుండా, వర్షం నీళ్లు భద్రకాళి బండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీలకు నీళ్లు రావడం ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే తంతు కొనసాగు తుంది. కానీ అధికారులు పెద్దనాలను ఏర్పాటు చేస్తే ఎంత భారీ వర్షం కురిసిన వర్షపు నీరు నాలా నుండి భద్రకాళి చెరువులోకి వెళ్తాయి. కానీ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఎఫ్‌టీఎల్ ఎక్కడ వరకు ఉన్నదో నిర్ణయించకుండానే పరిమిషన్లు ఉన్న ఇండ్లను సైతం కూల్చి వేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హనుమకొండ హంటర్ రోడ్ సర్వే నంబర్ 850 లో సుమారు 80ఏళ్ల నుండి పట్టాదారుల పేరు మీద భూమి ఉన్నదని బాధితులు చెప్తున్నారు, భద్రకాళి బండ్ నిర్మాణం చేసే సమయంలో చెరువులో మట్టిని బండ్ పక్కకు పోశారు. అందువల్ల ఎఫ్‌టీఎల్ ఎక్కడి వరకు ఉందో తెలియకపోవడంతో బండ్ పక్కకు ఉన్నది అంతా ఎఫ్‌టీఎల్ కిందికే వస్తుందని అనుకోవడం సరైనది కాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రకాళి బండ్ ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయించకుండానే సంబంధిత కుడా, రెవిన్యూ జీడబ్ల్యూఎంసీ అధికారులు ఎఫ్టిఎల్ లో తమ ఇండ్లు ఉన్నాయని తమ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వచ్చి కూడా పర్మిషన్ ఇచ్చిన ఇండ్లను, ప్రహరీ గోడలను కూల్చివేయడం దారుణమని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఎఫ్‌టీఎల్ నిర్ణయించడంతో పాటు హంటర్ రోడ్ నుండి భద్రకాళి చెరువు వద్ద ఉన్న గాయత్రి గుడి వరకు పెద్దనాలను ఏర్పాటు చేస్తే భద్రకాళి సమీపంలో ఉన్న కాలనీలలో భారీ వర్షం వచ్చినా నీళ్లు కాలనీల లోకి చేరవని, వెంటనే నాల ను విస్తరించాలని, పర్మిషన్ ఉన్న ఇండ్లను కూల్చివేయవద్దని డిమాండ్ చేశారు.



హై కోర్టు ఆదేశాలతో భద్రకాళి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు

హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసుల వారి సహకారంతో శనివారం ఉదయం వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలైన 28 ఏసీ షేడ్స్, 78 కాంపౌండ్ వాల్స్ ను తొలగించారు.సిటీ ప్లానర్ వెంకన్న సారధ్యంలో భద్రకాళి బండ్ సమీపంలోని ఎఫ్‌టీఎల్ పరిధి లోగల నిర్మాణాలైన జయ నర్సింగ్ కాలేజ్ నుండి భద్రకాళి బండ్ వరకు, సంతోషిమాత కాలనీ నుండి బొంది వాగు నాలా వరకు ఎఫ్ టి ఎల్ పరిధి లో ఉన్న ఏసీ షేడ్స్, కాంపౌండ్ వాల్స్ తొలగించారు.

రైతు బీమా పాలసీ దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మీనహ కొత్తగా పాస్ పుస్తకాలు జారీ అయిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు. రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా చేసుకోవడానికి అవకాశం ఉన్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధరణి పోర్టల్ లో ఈ ఏడాది జూన్ 28 లోపు పట్టా చేసుకున్న రైతులు, కొత్తగా ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, ఆధార్ కార్డ్ ప్రకారమే వయసు ప్రామాణికంగా తీసుకుంటారన్నారు తీసుకుంటారు.ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే భీమాకు అవకాశం ఉంటుందన్నారు. రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ లు వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలన్నారు.



నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన మెడికల్ కళాశాల, సమీకత కలెక్టరేట్ భవనాల పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని నూతన మెడి కల్ కళాశాల, సమీకత కలెక్టొంట్ భవనాల నిర్మాణ పను లను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో షిఫ్టల వారిగా పనులు చేయించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా వేగంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ విజయ భాస్కర్ ఉన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ

నవతెలంగాణ-శాయంపేట

కొత్తగా తెలంగాణ పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులందరూ ఆగస్టు 5 లోపు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.గంగాజమున శనివారం తెలిపారు. 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు ఉన్నవారు అర్హులని, ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎన్ని చోట్ల భూమి ఉన్నా కూడా ఒకే గ్రామంలో మాత్రమే బీమాకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు రైతు వేదికకు స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు. గతంలో రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతులకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఏవో గంగా జమున తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఎస్‌బీఐ ఉచిత శిక్షణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో హౌస్‌వైరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, బైక్ మెకానిక్, సీసీటీవీలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి తెలిపారు. ఆగస్టు 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆగస్టు 1వ తేదీలోపు పేర్లనమోదు చేసుకోవచ్చని తెలిపారు.వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, ములుగు, మహబూబాబాద్, జిల్లాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. 18 నుంచి 45 ఏళ్ల వయస్సు కలిగి తెలుగులో చదవడం, రాయడం వచ్చిన వారు తెలుపు రేషన్, ఉపాది హామీ కార్డు కలిగిన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం, సంస్కృతి విహార్, టీటీడీసీ, హసన్‌పర్తి, హనుమకొండ జిల్లా, 506371 చిరునామాలో 4 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, రేషన్, ఆధార్, విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకొని స్వయంగాగాని, పోస్టు ద్వారాగాని ఆగస్టు 1వ తేదీలోపు చేరునట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యంతోపాటు కోర్సు మెటీరియల్ ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం యోగ్యత సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. వివరాలకు 9704056522, 9849307873, 6281260878, 9949108934 నెంబర్లలో సంప్రదించాలని సంస్థ డైరెక్టర్ బాస రవి తెలిపారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ప్రతిభ కలిగిన విద్యార్థులకు డీఎస్ఆర్ ట్రస్ట్ ములుగు వారి చేత రూ.10వేల విలువైన నోట్ పుస్తకాలు జెడ్పీహెచ్ఎస్ వల్లభపూర్‌లో పంపిణీ చేశారు. అనంతరం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం బద్దం సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశంలో, వి ద్యార్థులకు చెందిన రోజు వారి హాజరు, జూన్ నెలలో జరిగిన నెలవారి పరీక్షఫలితాలను విద్యార్థుల తల్లిదండ్రుల కు వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల ఇంటి పనిని ప్రతీ రోజు గమనించాలి, వారి దైనందిన పనితీరును పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలలకు హాజరు అయ్యేటట్టు భాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరజ, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటస్వామి, పద్మలత, ప్రేమ్ ప్రసాదరావు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు గంజాయి నేరస్థుల అరెస్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేసి వారివద్ద సుమారు రూ.30 వేల విలువ గల 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. కేయూ ఇన్ స్పెక్టర్ కథనం ప్రకారం.. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై రాజుకుమార్ పోలీసు సిబ్బందికి ఈ నెల 19 న కాకతీయ యూనివర్సిటీ కాంపౌండ్ గోడ మీద ఐదుగురు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో ఎస్సై రాజుకుమార్ వారి వద్దకు వెళ్ళి విచారించగా వారు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వెంటనేవారిని అదుపులోకి తీసుకుని ప్రయత్నం చేయగా ఇద్దరు అక్కడినుంచి తప్పించుకొని పారిపోయారు. పోలీసులకు చిక్కిన మంద సాయి గణేష్, ఇనుగాల సన్నీ, దుంపేటి రాకేష్ లను పోలీసు స్టేషన్ కు తరలించి వారి వద్ద సుమారు రూ.30 వేల విలువగల 1.2 కిలోల గంజాయి, మూడు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకొనికోర్టులో హాజరుపర్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు.

ఈ సందర్భంగా కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు. యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపినిచ్చారు. ఈ కేసు దర్యాప్తులో అత్యంత ప్రతిభ కనబరిచి నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన ఎస్సైలు రాజ్ కుమార్, రామ్ చరణ్, పోలీసు సిబ్బంది సారంగపాని, శ్యామ్ రాజ్, రజిని కుమార్, సతీష్ కుమార్ లను కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ అభినందించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దామెర

తెలంగాణ వ్యాప్తంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్ష సూచన నేపథ్యంలో మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .వరదలు సంభవించే అన్ని ప్రదేశాల్లో చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా వాగులకు వరద నీరు చేరే ప్రమాదం ఉందని దానిని ప్రజలు గమనించాలని కోరారు. ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని శిథిలావస్థ గృహాల్లో నివసిస్తున్న ప్రజలుసైతం అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రహదారుల వద్ద రాకపోకలకు ఇబ్బందులు కలుగుచున్న చోట భారీ కేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థికి తీవ్ర గాయాలు

పరిమితికి మించి బస్సులో విద్యార్థులను ఎక్కిస్తుండగా తెగిన చెవి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న ఎల్కతుర్తి శ్రీ చైతన్య పాఠశాల మరో సారి వార్తల్లో నిలిచింది. పరిమితికి మించి విద్యార్థులను బస్సులో తరలిస్తుండగా ఓ విద్యార్థి చెవికి తీవ్రగాయాలయ్యాయి. ఇదే విషయమై తల్లిదండ్రులు యాజమాన్యంతో మాట్లాడితే దురుసు సమాధానం రావడంతో వారు అయోమయంలో పడిపోయారు. మండలంలోని ఇందిరానగర్‌లోని శ్రీ చైతన్యస్కూల్‌లో, భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల ప్రణయ్ తన కూతురు కొమ్ముల భవిష్యశ్రీని యూకేజీ లో చేర్పించాడు. ఎప్పటిలాగే స్కూల్‌కు వెళ్లిన భవిష్యశ్రీ, క్లాసులు పూర్తయిన తర్వాత ఇంటికి తిరిగి వస్తూ వ్యాన్‌ఎక్కే క్రమంలో మరో విద్యార్థి బ్యాగ్‌తగిలి చెవిపూర్తిగా తెగిపోయింది. గమనించిన స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు తీవ్రంగా రక్తం పోయింది. స్కూల్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్టు లేకపోవడం, బస్సులో పిల్లలపై పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం.

స్కూల్ వ్యాన్ లో ముప్పై మందిని మాత్రమే తరలించాల్సి ఉండగా, డెబ్బై మందిని తరలిస్తున్నట్లు, తల్లిదండ్రులు గుర్తించి, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, 'మీకు నచ్చింది చేసుకోండి' అని దురుసుగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. సదరు విద్యార్థినిని 108లో హనుమకొండ లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

ఇంటిని తాకుతున్న విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటలోని నాలుగోవార్డులోని ముదిరాజ్ కాలనీలో సాదు సదానందం ఇంటికి విద్యుత్ వైర్లు తాకుతుండడం, ఇటీవల వరుసగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో ఆ కుటుంబం భయాందోళనలతో నివసిస్తున్నారు. ఆవీధిలో వేసిన విద్యుత్ స్తంభం ఒకవైపుకు వంగడంతో విద్యుత్ వైర్లు ఇంటిని తాకుతున్నాయని, విద్యుత్ సిబ్బందితో విద్యుత్ వైర్లకు ప్లాస్టిక్ పైపులు తొడిగించినట్లు తెలిపారు. పైపులను కోసి తొడిగించడంతో ఇంటి గోడలలో ఉన్న బైండింగ్ వైరు విద్యుత్ వైర్లకు తాకినప్పుడల్లా జల్లు జల్లుమంటూ కరెంట్ షాక్ కు గురైనట్లు అనిపిస్తోందని అన్నారు. ఈ విషయాన్ని గత మూడు నెలల క్రితం విద్యుత్ అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వర్షాలకు ఇంటి గోడలు పూర్తిగా తడిచిపోయాయని, విద్యుత్ వైర్లు ఇంటిని తాకడం వల్ల విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేసి, విద్యుత్ వైర్లను తన ఇంటికి తాకకుండా సరిచేయాలని సదానందం వేడుకుంటున్నారు.

ప్రజలు తిరస్కరించినా మారని బీఆర్ఎస్ నాయకుల తీరు

- మాయమాటలు వారికి వెన్నతో పెట్టిన విద్య
- పారదర్శకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పారదర్శకమైనపాలన అందించే దిశగా అడుగులు వేసుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెళ్తుంటే తమ స్వార్థ రాజకీయ మనుగడ కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరుపై హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7 ఏళ్ల క్రితం నిర్మించిన రెండు పడకల ఇళ్లను ఇన్ని రోజులుగా ప్రజలకు ఇవ్వని మీరు నేడు ఎమ్మెల్యే ఆపుతున్నారని విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఏజెంట్లను పెట్టుకుని వసులు చేసి చాలామంది నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేశారని మీ బండారం బయటపడుతుందనే భయంతో నేను కారణంఅంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేగా ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదని అంటున్నారని ఆధారాలతో చూపిస్తున్నా మాడవిధులకు రూ.30కోట్లు నిధులు టెండర్లు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్ల నిధులు కేటాయింగా అందులో రూ.7 కోట్లకు ప్రొసీడింగ్‌లు కుడా తీసుకుని పనులు ప్రారంభించండం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, కేటీఆర్‌లతో తిరిగిన పాండురంగారావు అ నే వ్యక్తి కోర్టును ఆశ్రయించి ఆర్ట్స్ కళాశాల వెనకాల, భద్రకాళిబండ్ దగ్గర నిర్మాణంలో ఉన్న ఇళ్లను కూల్చివేయాలని కేసు వేసి ప్రస్తుతం తీర్పువచ్చిన క్రమంలో నేను చేయించానని ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్న తీరు చాలా సిగ్గుచేటన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఇళ్లపంపిణీకి సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తాం. రైతు రుణమాఫీలో అన్ని అవకతవకలు అంటున్నా నీకు అసలు వ్యవసాయం గురించి తెలుసాముందు మీ హరీష్‌రావుని రాజీనామా చేయమని చెప్పాలని డిమాండ్ చేశారు. నీ హయాంలో ప్రతిపాదించిన నయింనగర్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటి నుంచి మీ పాపాల చిట్టా ప్రజలముందు ఉంచుతానని నీ తమ్ముడు ప్రభుత్వ ఉద్యోగిగా రూ.30 వేలు కట్టి ఆఫీసర్స్ క్లబ్‌లో సభ్యత్వం తీసుకున్నాడు. వైస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం సలహాదారులు అని ఇక్కడముగ్గురికి సభ్యత్వంఇచ్చారు ఇవన్నీ కాదని నిరూపించాలని సవాల్ విసిరారు.

నా హయాంలో జరిగే ప్రతి అభివృద్ధి, సంక్షేమం ఆధారాలతో ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతానన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, రామ్‌ప్రసాద్, పోతుల శ్రీమాన్, విజయశ్రీ రజాలి, ఆనంద్, మాజీ కార్పొరేటర్ అబూబాకర్ బక్కర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ రామకష్ణ,బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వారికి కూడా లబ్ది
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ ఎస్‌బీఐ శిక్షణ కేంద్రం సమావేశ మందిరంలో శనివారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు చేతులమీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా హనుమకొండ, కాజీపేట,హసన్‌పర్తితోపాటు 55, 56,65,66 డివిజన్‌ల పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80మంది బాధితులకు మంజూరైన రూ.28 లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్‌రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలకు రూపకల్పన చేసిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. సిఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎంరేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మెన్ నిమ్మని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంనర్సింహారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు, కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం శివరాంప్రసాద్, ఆరెల్లివెంకటస్వామి, పోతరాజు ప్రభాకర్, పోలేపాక అశోక్, గొర్రె కిరణ్‌కుమార్, వీసం సురేందర్‌రెడ్డి, బిగుళ్ల సురేష్, మాజీసర్పంచ్‌లు జోరుక పూల, చిర్ర సుమలత విజయ్, మండల, గ్రామస్థాయి నాయకులు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, డివిజన్ల సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వరదల నివారణకు భద్రకాళి బండ్ పక్కన డ్రైనేజీ నిర్మించాలి





ఎమ్మెల్యే, కుడా చైర్మన్‌లకు అభయాంజనేయస్వామి కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని భద్రకాళి బండ్ పక్కన వరదముంపు నివారణకు శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ నగరంలో అభయాంజనేయ కాలనీ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలకు వినతిపత్రాలు అందించారు. శనివారం అభయాంజనేయకాలనీ కమిటీ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారావు, రహ్మతుల్లా షరీఫ్, సంపత్‌రావు, సంతోష్‌రావు, కాలనీప్రముఖులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రతినిధులను కలిసి వివరించారు. వర్షాకాలంలో గతంలో భద్రకాళి బండ్ నిర్మాణం చేపట్టక ముందు వర్షపునీరు, డ్రైనేజీనీరు కాలువల ద్వారా భద్రకాళి చెరువులో కలిసి అక్కడ నుండి మత్తడి ద్వారా బయటకు వెళ్లేదన్నారు. కానీ ప్రస్తుతం నూతనంగా భద్రకాళి బండ్ నిర్మించడంతో వరదనీరు వచ్చిన ప్రతీసారి జీడబ్ల్యుఎంసీ అధికారులు, సిబ్బంది అభయాంజనేయస్వామికాలనీలో ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు పొంది నిర్మించుకున్న ఇళ్లు, ప్రహారీగోడలను కూల్చివేసి వరద నీటిని మళ్లిస్తున్నారన్నారు. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి అప్పులు చేసి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేస్తుండడంతో పునర్‌నిర్మాణం చేపట్టాడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే భద్రకాళి బండ్ పక్కన అభయాంజనేయస్వామికాలనీలో శాశ్వత ప్రాతిపదికన 30ఫీట్ల వెడల్పుతో డ్రైనేజీ కాలువ నిర్మించాలని కోరారు. ఈ విషయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతీ గ్రామంలో ఐదువేల మొక్కలు నాటాలి : డీఆర్‌డీవో నాగపద్మజ

నవతెలంగాణ-కమలాపూర్



ప్రతి గ్రామంలో 5 వేల మొక్కలు నాటే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని డీఆర్‌డీవో నాగపద్మజ అన్నారు. శనివారం ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బందితో వనమహోత్సవంపై ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో 5వేల మొక్కలు నాటేవిధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ సిబ్బందికి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు పలుసూచనలు చేశారు. ప్రతీ గ్రామంలో ఈ ఏడాది వనమహోత్సవం కింద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 25లోపు ప్రతిగ్రామంలో 5వేలమొక్కలు నాటించాలని, ఐదుగురు రైతులచేత పండ్లతోటల పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉ న్న ఇంటర్నల్ రోడ్స్, పీఆర్‌రోడ్స్, ఆర్అండ్‌బి రోడ్స్, నేషనల్ హైవేల్లో తప్పనిసరిగా మొక్కలు నాటి ఉం డాలని, ప్రతీగ్రామంలో వాడలో పచ్చదనంగా కని పించే విధంగా వివిధ రకాల మొక్కలు నాటించాలన్నారు. డ్రాగన్‌ఫ్రూట్ ఒక రైతుకు అర ఎకరం వరకు రూ.2.63 లక్షల ఖర్చుతో ఉపాధిహామీ పథకంలో వస్తుందని, ప్రతిగ్రామంలో కచ్చితంగా డ్రాగన్ ఫ్రూట్‌పెట్టడం వలన ఆ రైతుకు ధనవంతుడయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ఉపాధిహామీ పథకం లో పండ్ల తోటల పెంపకం కింద ప్రతి రైతుకు గుంతలు తీయడానికి, మొక్కలు నాటినందుకుగాను, మొక్కల కొనుగోలు నిమిత్తం, ఎరువులకు, మూడేళ్ల ఆమొక్కల సంరక్షణకు, అంతర పంటలకు కూడా ఉపాధిహామీ నిధుల నుండి డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు.

గతంలో ఆయిల్‌ఫామ్ వేసుకున్న రైతులు కూడా బండ్ ప్లాంటే షన్‌గా కొబ్బరి మొక్కలు పెట్టుకోవచ్చని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ వ్యవసాయ అధికారుల సహకారంతో నిత్యం రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం పూర్తి చేయని ఉద్యో గులపై జిల్లా కలెక్టర్ కఠినచర్యలు తీసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- టాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుడిమల్ల రవికుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని టాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుడిమళ్ల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలసముద్రం ఏకశిలా పార్కు దగ్గర ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఆటోడ్రైవర్ల దీక్షనుప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామన్న హామీని తక్షణమే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో వున్న 6లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఆశ చూపించిన ప్రభుత్వం గడిచిన 7 నెలల్లో నేటికీ కార్యరూపం దాల్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు రూ.1000కోట్లతో కార్పొరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటోడ్రైవర్ బీమాపథకం అమలుచేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టాడు నాయకులు ఇమ్మడిశెట్టి రాజు, గౌని రాజు, ఆవుల నవీన్‌కుమార్, అక్కినపల్లి అంజన్న, గోపనబోయిన రాజు, అమంచ ప్రశాంత్, బండారి శ్రీకాంత్, దామెర సాగర్, తాళ్ళ అంజి, ఆకుల వెంకటేష్,పెసరు శివ,కొట్టే జోసఫ్, గాదేపాక కిరణ్, తప్పెట పరుశరాములు, కోయ్యడ శివ, వస్కుల రాజ్‌కుమార్, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలకు సీసీ రోడ్డు వేయాలని వినతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని ఇందిరా నగర్ శివారులోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారి గతుకుల మయంగా మారి వర్షపునీరు నిలిచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మరమ్మతులు చేయించి శాశ్వత సీసీ రోడ్డు వేయాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్ భద్రునాయక్, ఎంపీడీవో విజయ్‌కుమార్‌లకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హింగె భాస్కర్. హింగే రాజు, రమేష్, గొర్రె శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, మంకని చేరాలు, నరేష్ తదితరులు ఉన్నారు.

రుణమాఫీ సమస్యలపై హెల్ప్‌డెస్క్

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని ఆయా గ్రామాల్లోని రూ.1 లక్షలోపు రుణం ఉన్నా రుణ మాఫీకాని రైతులకోసం మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ ఆ ధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి యాదగిరి తెలిపారు. శనివారం సాయంత్రం వరకు 20 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈహెల్ప్ డెస్క్‌నిత్యంఅందుబాటులో ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఇచ్చినా దరఖాస్తులను జిల్లాఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఇఒలు సౌమ్య, ప్రవలిక, రైతులు పాల్గొన్నారు.

దామెర : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నడంపై మొదటి ద ఫాలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగినది మండలంలోని రైతులకు రుణమాఫీ పై ఏమైనా సందేహాలు ఉన్నచో దామెర రైతు వేదికలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏవో శ్రీనివాస్ తెలిపారు. హెల్ప్ డెస్క్ నెంబర్ కు7288878489 ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం కాకతీయ పోలీసుస్టేషన్ పరిధి పెగడ పల్లి చోటు చేసుకుంది. కేయూ ఎస్సై ఓజో రవి కథనం ప్రకారం పెగడపల్లికి చెందిన పిన్నింటి హరీష్ (30) అనే యువకుడి తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించింది. దీంతో తనకు ఎవరు లేరని ఇక ఒంటరితనాన్ని భరించలేని మనస్తాపంతో ఈ నెల 18న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు తరలించగా ఎంజీఎంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓజో రవి తెలిపారు.

అదనపు కలెక్టర్ రాధికగుప్తా బదిలీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తాను ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ చేసింది. హనుమకొండ అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం ఇంకా ఎవరిని నియమించలేదు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం జులై 21, 2024 www.navatelangana.com

మంత్రుల పర్యటన వాయిదా: ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు వస్తున్న మంత్రుల పర్యటన వాయిదా పడినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోరి కొత్తపల్లి మండలంలో ఎమ్మార్వో, ఎంపీడీవో భవన నిర్మాణాలకు శంకుస్థాపన, గణపురం మండలం మైలారం గుట్టల్లో ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన, భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ప్రారంభోత్సవం, డాక్టర్స్ క్యాంటీన్, భూపాలపల్లి కలెక్టరేట్ లో నిర్వహించబోయే రివ్యూ కార్యక్రమాలన్నింటిని కూడా రద్దు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

ఎడతెరిపి లేని వర్షాలు.. బొగ్గు ఉత్పత్తికి అంతరాయం..

నవతెలంగాణ-మల్హర్‌రావు



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బ్లాక్-1లో బొగ్గు ఉ త్పత్తికి, మట్టి తవ్వకాలకు అంతరాయం ఏర్పడిందని ఏఎమ్మార్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ పిఆర్ఓ మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఓసిపి పనులకు ఆటంకం కలగడంతో 7000 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు వెలికితీతకు అంతరాయం ఏర్పడినట్లుగా,1.30 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాల వెలికితీతకు ఆటంకం ఏర్పడిందన్నారు .ఓసిపిలో రోడ్లు బురదమయం కావడంతో బొగ్గు, మట్టి వెలికి తీసే, యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

సింగరేణి ఏరియా ఆస్పత్రిలో బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు

డిజిటల్ ఎక్స్ రే మిషన్‌ను ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలోశనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారిచే సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, మహిళా ఉద్యోగులకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన సింగరేణి మహిళలకు ప్రాథమిక దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించి వైద్యం తీసుకోవాలనే సదుద్దేశంతో బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపు కొరకు 110 మంది సింగరేణి మహిళా ఉద్యోగులు, సింగరేణి కుటుంబ మహిళలు రిజిస్ట్రేషన్ చేయించుకుని, హాజరయ్యారని ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ పద్మజ తెలిపారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ ఎక్స్ రే మిషన్‌ను జీఎం హుస్సేన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సయ్యద్ జామ బేగం, బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ శ్రావణ కుమారి బృందం, సీఎంఓఏఐ అధ్యక్షులు టి.వెంకట్ రాంరెడ్డి, అజ్మీర తుకారం డీజీఎం (పర్సనల్), సీజే సురేఖ డీజీఎం(ఫైనాన్స్), ప్రాజెక్ట్ ఆఫీసర్ భిక్షమయ్య, సివిల్ ఇంజనీర్ బాలరాజు, డివైపిఎం శ్యాం ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ గోపీకృష్ణ, మాట్రిన్ శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

ప్రభుత్వ పాఠశాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి రూ.పదివేల విరాళం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అందుకు అనుగుణంగా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు నాణ్యమైన విద్యను అందించాలని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల అభివృద్ధి నిమిత్తం రూ.పదివేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా జీవిత లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న, పాఠశాల కమిటీ చైర్మన్ వాసాల స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ట్రేడ్ ఎక్స్ పో ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

జులై 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్ ఎల్‌బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్ పోను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రఫీ విజ్ఞప్తి చేశారు. శనివారం గణపురం మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోట్రేడ్ ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపరాజు, రాజు నేరెళ్ల శ్రీనివాస్, కొండు మల్లేష్, గణపురం మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.షేక్ మదార్, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ మోరే, రాజు, నాగపురి శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి శ్రీను, అంకం రాజు, అరిగే జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూర్ గ్రామ రెడ్డిగాండ్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా అయిత సంపత్‌రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామ రెడ్డిగాండ్ల సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా అయిత సంపత్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా అయిత రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా తోటపల్లి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుంభం బాపురెడ్డి, కోశాధికారిగా అయిత స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చందులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన రెడ్డిగాండ్ల సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి, హక్కులపై పోరాటం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం



మండలం లోని గాంధీనగర్ శివారులో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట్ల పనులను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసే స్థలంలో జరుగుతున్న లెవలింగ్ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి మైలారం ప్రభుత్వ పాఠశాల వెనుకాల మల్లికార్జున స్వామి దేవస్థానం యొక్క స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగీలాల్ ఇండస్ట్రియల్ జీఎం రవి, ఇండస్ట్రియల్ వరంగల్ జోనల్ మేనేజర్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలలో వరద సహాయక చర్యలు: కలెక్టర్



విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొడానికి జిల్లా యంత్రాంగం సర్వం సన్నదం: ఎస్పీ

గోదావరి పరివాహక ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీల పర్యటన

నవతెలంగాణ-భూపాలపల్లి/మహదేవ్‌పూర్/పలిమెల

వరద సహాయక క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాలలో పర్యటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పర్యటించారు. అంబట్ పల్లి శివారులోని పెద్దాంపేట వాగు వంతెనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే వాటర్ బోట్ పనితీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధతిని పరిశీలించారు. అక్కడి నుండి మారుమూల గ్రామమైన దమ్మూరులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో విస్తతంగా కురుస్తున్న వర్షాలు వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు అధికారులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, తద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోడంతో పాటు విపత్తుల సమయంలో యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇలాంటి పర్యటనలు వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా పరిష్కరించడానికి అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలిమెల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికీ త్రి పేజ్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్రి పేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో 65 లక్షల వ్యయంతో సమీకత ప్రభుత్వ కార్యాలయాల సముదాయలు నిర్మాణం, కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో అధికారుల నివాసాల నిర్మాణాలకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనల పంపాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..అత్యధిక వర్షపాతం నమోదవుతుందని జిల్లాలో గోదావరి నది తో పాటు ఇతర వాగులు ఉదతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వాటర్ బోట్ ఉపయోగించి రక్షణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. దమ్మూరు లాంటి మారుమూల గ్రామాలలో ప్రజలు తమ పిల్లలను ఉత్తమ చదువులు చదివించాలని బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. మంచి విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, తహసిల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితి రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్ ,తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కే కదా అని పెంచితే..!

పక్షి వాలని చెట్టు.. కోనో కార్పస్..

నవతెలంగాణ-భూపాలపల్లి





ఈ మధ్య కాలంలో ఎక్కువగా రోడ్లకు ఇరువైపులా, రోడ్ల మధ్యలో కోనో కార్పస్ చెట్లు కనబడుతున్నాయి. ఇవి చాలా డేంజర్.. ఈ మొక్క పుప్పొడి వలన మనుషులకి శ్వాస సంబధిత వ్యాధులతో పాటు ఈ చెట్టు ఉన్న పరిసరాలు అన్ని ఆక్సిజన్ లెవల్స్ తక్కువగా ఉంటాయని శాస్త్రవేత్తలు ఎన్నో రోజులుగా చెపుతున్నారు.

పుప్పొడితో శ్వాసకోశ వ్యాధులు..

గత తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమ మహాయజ్ఞంలో విష గుళిక ప్రవేశించింది. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఈబృహత్ కార్యక్రమంలో హాలాహలం ఉప్పొంగేలా చేస్తోంది. ఇక్కడ... అక్కడ అని కాకుండా పట్టణాలు మొదలు. గ్రామాలు, తండాల దాకా ప్రతికూల ప్రభావ కారకం విస్తరించిపోయింది. ఆవిష గుళిక పేరు కోనోకార్పస్. కుబ్రాటేసి కుటుం బానికి చెందిన ఈ మొక్క ఎందుకూ పనికిరాదు. దీని ఆకులను పశువులు కూడా తినవు. ఈచెట్టుపై పక్షులు కూడా వాలవు. కీటకాలు దీని దరిచేరవు. కోనో కార్ప స్ నీడలో చివరకు పచ్చిగడ్డి కూడా మొలవదు. భూగర్భ జలాలను ఎక్కువగా విని యోగించే ఈమొక్క వేర్లు భూమిలోపల అడొచ్చే డ్రైనేజీ వ్యవస్థలను, పైప్ లైన్లను, కేబుళ్లను చీల్చుకుని వెళ్తాయి. అన్నింటికీ మించి కోనోకార్పస్ మానవాళికి శ్వాసకోశ వ్యాధుల ముప్పు ఎక్కువ.

ఆరోగ్యానికి ముప్పు..

విదేశీ మొక్క అయిన కోనోకార్పస్ మన వాతావరణ సమతౌల్యతను దెబ్బతీస్తుందని వృక్ష శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఇది సముద్ర తీర ప్రాంతాల్లో పెరిగే మడ జాతి మొక్క అని వివరిస్తున్నారు. దీని పుప్పొడి వల్ల అస్తమా, అలర్జీ లాంటి శ్వాసకోశ వ్యాధులు వస్తాయని వివరించారు. పశువులు, పక్షులకు ఉపయోగపడని ఈచెట్లు జీవ వైవిధ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వీలైనంత తొందరగా ఈ మొక్కలను తొలగించి వాటి స్థానంలో దేశీయ మొక్కలు నాటాలని వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. పర్యావరణానికి ప్రమాద ఘటికలు అని హెచ్చరిస్తున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ఇలా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం హరితహారం లో భాగంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సింగరేణి కార్యాలయాలు, బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జాతీయ రహదారుల ఇరువైపులా, డివైడర్ల మధ్యలో కోనో కార్పస్ మొక్కలు ఇబ్బడిముబ్బడిగా నాటేశారు. ఇప్పుడు అవి ఏపుగా పెరిగి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా తయారయ్యాయి. అంతే కాకుండా జిల్లాలో పలు మండలాల్లోని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది.

కోనో కార్పస్ చెట్లను పూర్తిగా తొలగిస్తాం..

గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యే, భూపాలపల్లి



గత బిఆర్ఎస్ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.కోనో కార్పస్ మొక్కలు. అందంగా కనిపిస్తాయనుకున్నారు. కం టికి ఇంపుగా ఉంటా యనుకున్నారు. విదే తశాలలో వీటిని చూసి చక్కగా దిగుమతి చేసుకొని జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో కూడా విచ్చలవిడిగా నాటి ంచారు. మనిషి మనుగడకు ప్రాణా ంతకం అయినా కోనో కార్పస్ చెట్ల గురించి నిజం తెలిసినా నేను ప్రత్యేక చొరవతో మొదటగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గతంలో నాటిన చెట్లను తొలగించడం జరిగింది. ఇదే సమయంలో జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి, డివైడర్ల మధ్యలో, పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న చెట్లను తొలగించాలని మున్సిపల్, సింగరేణి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అతి త్వరలోనే ఈ కోనో కార్పస్ చెట్లను తొలగించి, వాటి స్థానంలో దేశీయ మొక్కలను నాటుతాం. ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడుతాం.

భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్/మల్హర్‌రావు



భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు భూపాలపల్లి జయశంకర్ జిల్లా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడు రోజులుగా ఏడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. పెద్దపల్లి ఎ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు వరద నీటి ప్రవాహాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ల, జిల్లా అధికారులు పోలీసు అధికారులను ఆదేశించారు. , ప్రజలకు ఇలాంటి ముప్పు రాకుండా వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు.చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని తెలియజేశారు.. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచోట జాగ్రత్త వహించాలని, ఐరన్ విద్యుత్ స్తంభాలు ఉన్నచోట విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు..ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు. గోదావరి నది , వాగుల పరివాహ గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు పూర్తి దృష్టి సారించాలని కోరారు.

సాధారణ బదిలీల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలి

పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి ఎంపీపీఎస్ యస్.కాలనీ పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమములో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బదిలీలలో నష్టపోయిన ఉపాధ్యాయులను గుర్తించి వారికి సత్వరమే న్యాయం చేయాలని, పదోన్నతుల్లో మిగిలిన పోస్టులను కూడా పదోన్నతుల ద్వారా నింపాలని, ప్రభుత్వము సాధారణ బదిలీలు చేపట్టిన నేపథ్యంలో విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఉద్యోగులను, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ సాధారణ బదిలీలలో అవకాశం కల్పించాలని, ఎంతో కాలంగా ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. . కావున పది సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్న వారిని వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, జిల్లా సహా అధ్యక్షులు మంద రమేష్, రాజ్‌కుమార్, జిల్లా బాధ్యులు కురసం అశోక్, శరత్, మల్లేశం,పెంటి శ్యామ్, సునీత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన కాంగ్రెస్‌ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా 2022 మే 6న వరంగల్ బహిరంగ సభలో కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో, 2023 సెప్టెంబర్ 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ గారు ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి విడతలో రూ.లక్షలోపు రుణమాఫీకి 11,50,193 మంది రైతుల ఖాతాలకు 6,098,93 కోట్ల రూపాయలు విడుదల చేయడం శుభపరిణామం. ఈ రుణమాఫీ ద్వారా ద్వారా 10,84,050 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడు నెలల కాలంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు కూడా నిర్వహిస్తుందని, అలాగే ఎన్నికల హామీలో భాగంగా హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి చేసి కాంగ్రెస్ మాటే శిలా శాసనం అని నిరూపించిందిందన్నారు.

గోదావరి పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్


గోదావరి తీర ప్రాంతంలో విస్తారంగా వర్షాలు పడుతున్నందున, అన్ని ప్రాజెక్టుల నుండి నీటి విడుదల జరుగుతున్నదని, గోదావరి నదీ ప్రవాహం పెరుగుతున్నందున కాళేశ్వరం, పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్ళరాదని, అదేవిధంగా ప్రజలు గోదావరి తీర ప్రాంతంలోకి స్నానాలకు గాని ఇతర పనులకు గాని వెళ్ళరాదని, పశువులను ఆరుబయట మేతకు వదలొద్దని, జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూం18004251123 నంబర్లు కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

మేడిగడ్డకు భారీ వరద...

85 గేట్లు ఎత్తివేత

మూడు లక్షల 73 వేల 500 క్యూసెక్కుల నీరు విడుదల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నుంచి వరద వచ్చి చేరుతోంది. గత రెండు రోజులుగా వస్తున్న భారీ వర్షాల కారణంగా మేడిగడ్డ బ్యారేజ్ కి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది దీంతో బ్యారేజీకి మూడు లక్షల 73 వేల 500 క్యూసెక్కుల మేర వరద రాగా జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్ని గేట్లను ఎత్తి ఉంచారు. దీంతో అదేస్థాయిలో వరదను దిగువకు వదులుతున్నారు. వరద . ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని ఇంజనీర్ అధికారులు వెల్లడించారు.

కాళేశ్వరం గోదావరిని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్




గత రెండు మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలతో పాటు గోదావరి ఉధృతంగా రావడంతో కాళేశ్వరం వద్ద 9 అడుగులకు నీరు చేరడంతో జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ రెవెన్యూ అధికారులు శనివారం తహసీల్దార్ ప్రలాద్ రాథోడ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి గోదావరి సెంటర్‌కు పెళ్లి వాగులను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. వారి వెంట ఎంపీఓ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్, ఎంపీడీవో

నవతెలంగాణ-మల్హర్ రావు



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల తహశీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యాంసుందర్ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పీవీనగర్, వళ్లెంకుంట గ్రామాల్లోని చెరువులు, మానేరు, బొగ్గుల వాగు, దబ్బగట్టులోని అరేవాగు లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరు బయటకు వెళ్లవద్దన్నారు.తాడిచెర్ల, మల్లారం, పీవీనగర్, కుంభంపల్లి, వళ్లెంకుంట, కొండంపేట తదితర మానేరు పరివాహక ప్రాంతాల్లో పశువుల కాపర్లు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పాత ఇండ్లలో ఉండకూడదని, వాగులు,చెరువుల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు: ఎస్సై

నవతెలంగాణ-టేకుమట్ల

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా మండల ప్రజలు ఎవరు కూడా అత్యవసర మైతే తప్ప ఇండ్ల నుండి బయటకి రాకూడదని స్థానిక ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శనివారం మండలంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల తో చెరువులు, వాగుల్లోకి భారీ నీటి ప్రవాహం చేరుతుంది కనుక వీటి వద్దకు, మత్స్యకారులు, ప్రజలు చేపలు పట్టేందుకు సాహసించి వెళ్లకూడదన్నారు. రైతులు పంట పొలాల వద్దకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తడిసిన కరెంటు స్తంభాలను తాకకూడదని, విద్యుత్ వైర్లను ముట్టుకోకూడదని ఎవరైనా ఆపదలో చిక్కుకున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ తూల రమేష్, కానిస్టేబుల్ మహేందర్ ,సుమన్, నాగరాజు, హోంగార్డు రాజయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
జనగామ
ఆదివారం జూలై 21, 2024 www.navatelangana.com

కార్మికులు అంకితభావంతో పనిచేయాలి

- జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వప్న



నవతెలంగాణ-జనగామ

జనగామ ఆర్టీసీ డిపో అభివృద్ధికి కార్మికులు అంకితభావంతో పని చేయాలని డిపో మేనేజర్ ఎస్.స్వప్న కోరారు. సికింద్రాబాద్ ఆర్ఎం కార్యాలయం నుండి పదోన్నతిపై జనగామ డిపో మేనేజర్ గా వచ్చిన స్వప్న శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జనగామ డిపో ఆర్టీసీ కార్మికులతో కార్మికులతో సమావేశమై వలు విషయాలు మాట్లాడారు. డిపో అభివృద్ధికి కార్మికులు ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వ్యవహరించాలన్నారు.

ఖాతాల్లోకి రుణ మాఫీ సొమ్ము జమ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతు రుణ మాఫీ సందర్భంగా జనగామ జిల్లాలో మొదటి విడతలో భాగంగా 26373 మంది రైతు కుటుంబాలకు చెందిన రుణ ఖాతాల్లోకి రూ. 149.35 కోట్ల రుణ మాఫీ సొమ్మును ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఘన్‌పూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని 5 మండలాల్లో 10927 రైతు కుటుంబాలకు, జనగామ నియోజకవర్గంలోని 4మండలాల్లో 7373 రైతు కుటుంబాలకు, పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 3 మండలాల్లో 8073 రైతు కుటుంబాలకు చెందిన రైతుల ఖాతాల్లోకి 149.35 కోట్ల రూపాయల సొమ్మును జిల్లా రైతుల ఖాతాల్లో జమ చేశారు. అదే విధముగా జిల్లాలో గల మూడు శాసనసభ నియోజకవర్గ పరిధిలో మొత్తం 233.33 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినది.

రైతు రుణమాఫీకి పాసుపుస్తకాలు మాత్రమే ముఖ్యమని రేషన్ కార్డు కాదని ప్రభుత్వం స్పష్టంగా తెలిపిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

హరీష్‌రావు రాజీనామా చేయాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామాకు రెడీగా ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతన్నకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చిన సందర్భంగా, మొదటగా రూ.1లక్ష రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ,రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు రాజీనామా చేయడానికి రెడీగా ఉండు అని చేర్యాల మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో గ్రామ గ్రామాన రైతులు రుణమాఫీ పండుగను నిర్వహించాలని కోరారు.

కన్నుల పండువగా వార కళ్యాణం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని సన్నిధానంలో కార్తీకమాసం పురస్కరించుకుని శనివారం వార కళ్యాణంవేద మంత్రోశ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు నిర్వహించారు. భక్తులు వేముగంటి రాంప్రసాద్, శ్రీదేవి, అభిషేక్, అలాగే వేముగంటి శ్రీనివాస్, రమేష్ దంపతులు, ముగ్దుంపురం కిషోర్ కుమార్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణానంతరము మిడివెల్లి జ్యోతి, సంజీవ్, కుమారస్వామి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి.లక్ష్మీప్రసన్న, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల స్పీకర్ బహుకరణ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీలు పదోన్నతులలో భాగంగా ఈ పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు నక్క కుమార్, పోలేపల్లి లక్ష్మణ్, మహ్మద్ సలావుద్దీన్, పుప్పాల సుమలత హిమ్మత్ నగర్ పాఠశాలకు 16000 విలువైన స్పీకర్ బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంగు జయప్రకాశ్‌కు ఈ స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ఈ పాఠశాల లో వివిధ విషయ నిపుణులుగా విధులు నిర్వర్తించి బదిలీ, పదోన్నతులతో ఈ పాఠశాల నుండి వెళ్ళిన ఈ ఉపాధ్యాయులు ఇంతటి విలువైన వస్తువును పాఠశాలకు అందించడం హర్షణీయమన్నారు. విద్యార్థుల ఆదరాభిమానాలు, తల్లిదండ్రుల మన్ననలు పొందిన ఈ ఉపాధ్యాయుల విధి నిర్వహణ ఎంత స్ఫూరిదాయకమో అర్థం అవుతోందన్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ, మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి,మాజీ విద్యా కమిటీ చైర్ పర్సన్ యార మంజుల రవి,పాఠశాల ఉపాధ్యాయ బందం అభినందించారు.

ముదిరాజ్ కులస్తులను బీసీ-ఏలో చేర్చాలి





నవతెలంగాణ-జఫర్‌గడ్

బిసి-డిలో ఉన్న ముదిరాజ్ కులస్తులను బిసి-ఎలో చేర్చాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజులు బీసీ-డి నుండి బీసీ-ఎ లో కలపాలని, 2009లో ఇచ్చిన జీవో ప్రకారం బీసీ -ఏలోకి మార్చాలని ప్రస్తు తం సీఎం రేవంత్ రెడ్డి అభయ హస్తంలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని గౌడసంఘాలకు ఇచ్చినట్టుగా, ముదిరాజ్ సంఘానికి కూడా 50ఏళ్ల నిండిన వారికి పెన్షన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు చవన బోయిన సోమనరసయ్య, సొసైటీ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి, యాట రాజ్‌కుమార్, చిక్కుడు రామ చంద్రు, సింగారపు వెంకటయ్య, మొట్టక ఎల్లయ్య, తిప్పరబోయిన కృష్ణ, అన్న బోయిన సంపత్, కుక్కల సారంగం, సందీప్, పెండ్యాల రవి, దయ్యాల వెంకటయ్య తదితర లు పాల్గొన్నారు.

దేవరుప్పుల : ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుంచి బిసి-ఎలో చేర్చాలని డిటీ నవీన్‌కుమార్‌కు మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్ ఆధ్వర్యంలో అ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగరబోయిన మల్లయ్య మండల ముదిరాజ్ సభ్యులు శనివారం వినతిపత్రంను అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షులు బోందుగుల సోమయ్య,కాశబోయిన మల్లేష్, భువనగిరి మారయ్య, తునికి అంజయ్య,దండు యాదగిరి నాయకులు పెండాల కనకయ్య ,సాయిలు ,నిమ్మల గణేష్ ,చెరకు జలేందర్, బోజ్జం యాకయ్య ,చిక్కుడు ఎల్లయ్య ,పిట్టల యాదయ్య ,నర్ర యాదగిరి , పందనబోయిన రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు .

నిరుద్యోగుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులా ?



నవతెలంగాణ-బచ్చన్నపేట

నిరుద్యోగుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు చేయడంఉందని బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు. శనివారం నిరుద్యోగుల సమస్యల కోసం ధర్నా చౌక్ దగ్గర మహాధర్న ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం ఏర్పాటు చేసిన ధర్నాకి వెళ్లకుండా బీజేవైఎం నాయకులను అరెస్టు చేశారనీ ఆయన మండిపడ్డారు.

అరెస్ట్ అయిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కక్కర్ల గణేష్, భాస్కర్ రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో నీటి ప్రవాహాలు ఉధృతంగా కొనసాగుతన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య సూచించారు. శనివారం మండలంలోని తొర్రూరులో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై మోడంసాయి ప్రసన్న కుమార్‌లతో కలిసి సందర్శించి నీటి ప్రవాహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ కుంటలు చెరువులునిండి నీటి ఉధృతి ఎక్కువగా ఉంటుందని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు సహసాలుచేసి వరదను దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. కుంటలు, చెరువులు నిండటం వల్ల ఏ ఒక్కరూ చేపలు పట్టేందుకు వెళ్లరాదని సూచించారు. మంగలి కుంట గ్రామానికి దగ్గరలో ఉండటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఊర చెరువు మత్తడికి గండి పడటతో మరమ్మతుల కోసం ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పకడ్బందీగా ప్రీ ప్రైమరీ విద్య : కలెక్టర్





నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల అక్షరాభ్యాసంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పూలమొక్కను నాటి, జ్యోతి ప్రజ్వలనగావించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీలోని 3 ఏళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్‌ను పరిశీలించి, సంబంధిత టీచర్లను అభినందించారు. ఈ క్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్ బ్యాగ్స్, జూ పార్క్ వంటి ప్రీ ప్రైమరీ విద్యా మెటీరియల్‌ను తనిఖీ చేశారు. అలాగే పిల్లలు చెప్పే కథలను, అంగన్వాడీలో చిన్నారులకు నిర్వహించే తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు. అదే విధంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి, 3-5 ఏళ్ల వయసు గల పిల్లలు అంగన్వాడీల్లో ఉండాలన్నారు. వారికి ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తైన అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు.

పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. వారవారం కేంద్రానికి వచ్చి తమతమరి పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి, కేంద్రాలకు వచ్చే భోజనం తింటున్నారా? లేదా? అని గర్భిణీలు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఐదు సార్లు శుచిరుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, గుడ్లు, పాలు, పప్పు వంటి బలమైన భోజనాన్ని తినాలని, తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక (బచ్చన్నపేట) మండలంలోని టీజీ మోడల్ పాఠశాలను సందర్శించి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహా రాన్ని పర్యవేక్షించి, నాణ్యమైన సరుకులతో నిత్యం పరిశుభ్రతా చర్యలు పాటిస్తూ, విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అకాడమిక్ కు సంబంధించిన మార్కులను, మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని సూచించారు. ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే పేరెంట్-టీచర్ సమావేశంలో పాఠశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే చర్చించాలని, వాటిపై చర్యలు తీసుకొని పరిష్కరించాలన్నారు.

అలాగే పేరెంట్ -టీచర్ సమావేశంలో చర్చించే సమస్యలను, పరిష్కరించిన వాటికి సంబంధించి రిజిస్టర్లను నిర్వహించి, వాటిలో నమోదు చేయాలని తెలిపారు. ఒక పీటీఎంలో గుర్తించిన సమస్యలను ఎంత వరకు పరిష్కరించగలిగామో తరువాత జరిగే పీటీఎంలో పరిశీలించుకోవాలని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నారా? ప్రతి రోజూ బడికి హాజరవుతున్నారా? అని విద్యార్థులను అడుగగా, మధ్యాహ్న భోజనం బాగుందని, టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నామని, ప్రతి రోజూ బడికి వస్తున్నామని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, జీసీడీఓ గౌసియా బేగం, సీడీపీఓ రమాదేవి, తహసిల్దార్ విశాలాక్షి, సూపర్వైజర్ కవిత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ



నవతెలంగాణ-జనగామ

విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జనగామ మండలకమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుమ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు జిల్లా ఫీజు రెగ్యులేషన్ కమిటీ నిర్ణయం మేరకు ఫీజులు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు కట్టలేక పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవతున్నారన్నారు. ప్రైవేట్ కళాశాల పాఠశాల యాజమాన్యాలు అధిక పీసులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు తూట్లు పడుతున్నారన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ డిఎఫ్ఆర్సి కమిటీని ఏర్పాటుచేసి ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. జీవో నెం.01, 91, 376 ప్రకారం ఫీజులు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఐఐటీ, టెక్నో అనే పేర్లతో అధిక ఫీజులు వసులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రైవేటు స్కూల్ సరైన వసతులు కూడా లేవని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటాలు చెయడానికి సిద్ధంగా ఉందని, విద్యా రంగా సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆర్య, శ్రీనాథ్, నాయకులు వైష్ణవి, స్పందన,హారిక, దీక్ష, రేఖ,వర్షసహస్ర, నిశిత తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్రనాయక్‌లతో కలిసి కలెక్టర్ ఎస్సీ/ఎస్టీయాక్ట్, 1989 కింద జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 14 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు జనగామ నియోజకవర్గానికి చెందినవి 10, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించినవి 4నమోదైనట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే ఈ కేసుల విషయంలో విచారణను వేగవంతం చేయాలని సంబంధిత విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఈ కేసుల పరిష్కారంలో విధించే పరిహారానికి సంబంధించిన పూర్తి నివేదికను 15రోజుల్లో సమర్పించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతీనెల 30న పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని, ప్రతిమూడు నెలలకోసారి జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష జరపాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి కె.దయానంద రాణి, డీసీఎస్ఓ రోజా రాణి, డీఏఓ వినోద్ కుమార్, డీఈఓ రాము, అన్ని డివిజన్ల పోలీసు,విజిలెన్స్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కబడ్డీ నూతన మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కొడకండ్ల

జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ తోటకూరి గట్టయ్య అధ్యక్షతన శనివారం కొడకండ్ల మండల అసోసియేషన్ కబడ్డీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పాము శివకుమార్ ఉపాధ్యక్షులుగా అడపా నవీన్ మనసయాకేష్ సెక్రటరీగా ఎండి అస్లాం కోశాధికా రిగా వలపు కుమారస్వామి కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమంది ఎన్నికయ్యారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి : ఏసీపీ



నవతెలంగాణ-పాలకుర్తి

యువత జీవితాలను నాశనం చేసే డ్రగ్స్ మహమ్మరిని తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా, జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్‌ల ఆదేశాల మేరకు శనివారం మండలంలోని బమ్మెర ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్‌తో పాటు, గుట్కా, మత్తు పానీయాల వచ్చే నష్టాలపై పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డితో కలిసి అవగాహన కల్పించారు. ఇన్చార్జి హెచ్ఎం రామ్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. డ్రగ్స్,గుట్కా, మత్తుపానీయాల వల్ల యువత భవిష్యత్తు చిత్తుగా మారుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు కోసం యువతను సన్మార్గంలో నడిపించేందుకు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిషేధిత వస్తువులు డ్రగ్స్, గుట్కాలు వాడినా, విక్రయించినా, యువత మత్తు పానీయాలకు బానిసైనా విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

యువత భవిష్యత్తే దేశ భవిష్య త్తు అని ప్రతి ఒక్కరూ డ్రగ్స్, గుట్కా మహమ్మరి నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సైబర్ నేరాలతో పాటు అపరిచితుల బారి నుండి కాపాడుకునేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం







నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ దివ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు బాల, బాలికల మానసిక ఎదుగుదల ఉన్నతికి పాటుపడతామని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తూ ప్రి ప్రైమరీ పాఠశాలగా అభిద్ధి చేస్తున్నామని గొప్పనిర్ణయం తీసుకొందని అన్నారు. ఆటపాటతో విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ, అనురాధ, శోభ, ఉపేంద్ర, సరోజన, స్వరూప పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల పరిధిలోని బొంత గట్టు నాగారం, పోతారం, అంగన్వాడి కేంద్ర లలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం అంగన్వాడి టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. పుష్పలత, భాగ్యలక్ష్మి, అని త, సుజాత, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, కిషోర బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : మండలంలోని మచ్చుపహాడ్‌లోని అంగనవాడి కేంద్రంలో అంగన్‌వాడి సూపర్వైజర్ మురీలాదేవి ఆధ్వరంలో అంగవేవాడి చిన్నిపిల్లలకు అక్షరాభ్యాస కార్యకమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఎస్ హెచ్ఎం బండారు యెంకయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల చైర్మన్ మమము, తల్లులు, అంగనవాడి టిచ్చరు రాధిక, ఆయా కవిత, ఆయ, ఉపేంద్ర హజరైనారు.

పాలకుర్తి : అంగన్వాడి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బమ్మెరలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 15 నుండి 19 వరకు గ్రామాల్లో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి రెండున్నర సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో బమ్మెర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్‌తో పాటు అంగన్వాడి టీచర్లు బిక్షం, తార, నాగమణి, పాఠశాల ఉపా ధ్యాయు లు, గ్రామ స్తులు పాల్గొన్నారు.



కొడకండ్ల : అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్ట ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు అక్షరాభ్యాసం నేర్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి సెంటర్ల ద్వారా పిల్లలకు విద్యాభ్యాసం బాలింతలకు గర్భిణీలకు పౌష్టిక మైన విటమిన్ పదార్థాలు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినిచేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ప్రభాకర్ తో పాటు అంగన్వాడి వర్కర్స్ మైముదా సరిత మాధవి మంజుల ఉప్పల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం జులై 21, 2024 www.navatelangana.com

ఎన్నికల హామీల అమలుకై ప్రజా పోరాటాలు..

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి దుండివీరన్న

నవతెలంగాణ-మరిపెడ



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇంటికొక్కంటికి రూ.పది లక్షల బడ్జెట్ ను విడుదల చేయాలని, ఎన్నికలో ఇచ్చిన హామీల అమలుకై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి కామ్రేడ్ దుండి వీరన్న అన్నారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దుండి వీరన్న మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతగా వ్యవహరించి ప్రజా ఉద్యమాలను అనిచివేసిందని ఆరోపించారు. అలాంటి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వీరన్న తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో నూతన ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వానికి గెలిపించిన విషయం తెలిసిందేనన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా అమలు చేయాలని దుండి వీరన్న డిమాండ్ చేశారు. .ఈ సమావేశంలో సీపీఐ (ఎం)మరిపెడ మండల నాయకులు నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య, కొండ ఉప్పలయ్య గ్రామ నాయకులు, ఎర్ర వెంకన్న, కామెండ్ల వెంకన్న, జినక సైదులు, జినక జామూర్తి, జిన్నా మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, జినక సుజాత, జినక శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఇనుగుర్తి గ్రామపంచాయతీ..

నూతన జీపీ నిర్మాణం చేపట్టాలి

భయం గుప్పిట్లో విధులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో రీఫర్ చెక్కలు, పెంకలతో నిర్మించిన గదిలో విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయం పైభాగం పూర్తిగా దెబ్బతిని దుమ్మురాలడం, పెంకలు పగలడం వల్ల గదుల్లో ఉండే విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులపై మట్టి పెల్లఉ పడుతున్నాయి. కిటికీలు, తలుపులు మరమ్మత్తులకు గురవడంతో సిబ్బంది వాటికి తాత్కాలికంగా అట్ట ముక్కలు, దారాలతో అమర్చినా వర్షం కురిస్తే విలువైన పత్రాలు తడిసి ముద్దవుతున్నాయి. భవనం నిర్మాణం కోసం గత ప్రభుత్వం పూనుకుంది. ఇందుకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యుడు ఎంపీ నిధులతో రూ.25 లక్షలు కేటాయించింది. పనులు నిర్మాణం చేపట్టే సమయానికి అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఆ తరువాత పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చింది. కోడ్ ముగిసిన నప్పటికీ నిర్మాణ పనుల్లో పురోగతి లేదు. 'నవ తెలంగాణ' పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరణ కోరగా... పనులకు సంబంధించి గుత్తేదారులు ముందుకు రావడం లేదన్నారు. ఎవరైనా ముందుకు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కార్యాలయానికి కేటాయించిన నిధులను ఆరా తీస్తామన్నారు. తద్వారా పనులు ప్రారంభించవచ్చన్నారు. అయితే శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీలోకి వర్షం కురిసినప్పుడల్లా నీరు వస్తుందని పైకప్పు ఊడి మట్టి పడుతున్న గదిలోనే గ్రామపంచాయతీ పరిపాలన నడుస్తుంది. ప్రభుత్వం స్పందించి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చినుకులు ఆగవు .. చెరువులు నిండవు..

తడిసి ముద్దయిన గ్రామాలు తండాలు..

రోడ్లన్ని బురదమయం.

నవతెలంగాణ-మరిపెడ



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం, భద్రాది కొత్త గూడెం జిల్లాలకు పక్కనే ఉన్న మహబూబాద్ జిల్లా లో కూడా వర్ష ప్రభావం ఉంది. ఆశించినంత స్థాయిలో వర్షం రాకపోగా వచ్చిరాని చినుకులతో చినుకులు ఆగేది లేదు.. చెరువులు నిండేది లేదనే విధంగా పరిస్థితి ఉందని పలు గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు వాపోతున్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో ఉన్న చెరువులు కుంటలకు నీరు పెద్దగా రాలేదు. కాని ఎగువన కురుస్తున్న వర్షాలకు ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులకు ఇప్పుడిప్పుడే వరద నీరు చేరుతుంది. పంటలకు మాత్రం లాభం చేకూరే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా వివిధ గ్రామాలలో మట్టి రోడ్లన్నీ బురద రోడ్లుగా మారిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మండలంలోని రాంపురం నుండి కొత్తపల్లి, దాట్లకు వెళ్ళవలసిన తారు రోడ్డు ల్లో వాహనాలు ఇరుక్కుపోయి ఇబ్బందులకు గురవుతున్నట్లు రాంపురం గ్రామానికి చెందిన పలువురు తెలిపారు. రూ.కోట్లతో ఈ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయగా ఎన్నికల రిత్యా పనులు ఆగిపోయాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, అయినా ఇప్పటికీ ఈరోడ్ల పరిస్థితి పట్టించుకునే నాధుడే లేరనేది ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించాలని రాంపురం, దాట్ల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా అబ్బాయిపాలెం గ్రామంలో ఎస్సీ కాలనీలో సరైన రోడ్లు లేక వర్షాలు వస్తే బురదమడుగులతో దర్శనమిస్తున్నాయి, గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కాలువకి సరైన రోడ్లను కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని దళిత కాలనీ చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామ పంచాయతీ పరిధిలో మర్రిగూడెం కాలనీలో దళితులు పేదలు ఉంటున్న ఆవాస ప్రాంతాలకు రోడ్డు లేక రాత్రి వేళల్లో తేళ్ళ, పాముల బెడదతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆ కాలనీకి చెందిన కామెండ్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో సేవా నగర్ లో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల కు వెళ్లాలంటే విద్యార్థులు తల్లిదండ్రులు నరకం చూడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజుల నుండి చిరుజల్లులతో రోడ్లన్నీ చిత్తడి మారిపోగా పాలకవర్గం, ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆ కాలనీలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు.

రాయల చంద్రశేఖర్ సంతాప సభలను నిర్వహించాలి

నవతెలంగాణ- మహబూబాబాద్

సీపీఐఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథ) కేంద్ర కంట్రోలింగ్ కమిషన్ చైర్మన్, సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం)జాతీయ కన్వీనర్ రాయల చంద్రశేఖర్ సంతాప సభలను ఈ నెల 25 వరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్)ప్రజాపంథ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. రాయల చంద్రశేఖర్ జూలై 16న రైలు ప్రమాదంలో మరణించారని ఆయనను స్మరిస్తూ ఈనెల 25 వరకు గ్రామ గ్రామాన సంతాప సభలు, జులై 28న ఖమ్మంలో జరుగు రాష్ట్రస్థాయి సంతాప సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం తదితరులు ప్రసంగించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం:

ఆరోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగ్గుతండా పంచాయితీ బంజారతండా గ్రామ నివాసి ఇస్లావత్ దళ్ సింగ్(34) గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ శనివారం మరణించాడని తెలిపారు. రెండు రోజుల క్రితం దళ్ సింగ్ కు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారని, చికిత్స పొందుతున్న సమయంలో మృతి చెందాడని, మృతుడికి గత సంవత్సరమే వివాహం జరిగిందని, భార్య ఆరు నెలల బాబు ఉన్నారన్నారు. ఈసంఘటనతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జీ, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, స్థానిక జూనియర్ సివిల్ జడ్జీ మట్ట సరిత అన్నారు. శనివారం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర పాఠశాలలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథి గా పాల్గొని ఆమె మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై ఎంతో కొంత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాలలో గల సౌకర్యాలు, సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వసతిగృహం పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాశరథి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు కోరారు. దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభను ఈనెల 22న మహబూబాబాద్ లో నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈనెల 22న దాశరథి స్వగ్రామమైన చిన్నగూడూరు మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి చిన్నగూడూరు నుండి మహబూబాబాద్ వరకు బైక్ ర్యాలీ అనంతరం మహబూబాబాద్ లో ప్రారంభ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతి నిధులు, ప్రముఖులు, కవులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , బానోత్ రవికుమార్ , గునిగంటి కమలాకర్ , జెర్రిపోతుల వెంకన్న మంగళంపెల్లి కన్నా, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ , డౌలాగర్ శంకర్ , అంబాల శివకుమార్ , కరుణాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని నీటి ప్రవాహాలకు దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 7995 074803 ను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచి ంచారు. వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు అవకాశం ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్ దగ్గర ఉండ రాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్, వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో రెండు రోజులు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ప్రజలు అవసరం అయితేనే ప్రయాణం చేయాలని అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, భారీ వర్షాల దృష్ట్యా అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656928 నంబర్ కు సంప్రదించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటు మహబూబాబాద్ జిల్లాకు భారీ వర్షాలు (రెడ్ అలర్ట్) సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుందన్నారు. జిల్లా పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్నాఅత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు 8712656928 నంబర్‌కుసంప్రదించగలరని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీస్ స్టేషన్ల నందు అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థితిగతులపై ముందస్తు సమాచారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమనించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని సిబ్బంది అలాంటి ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.

సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజెన్సీ మండలాలకు అందించాలి

ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్‌కు

అఖిల పక్షం నాయకుల వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గార్ల:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీ మండలాలకు అందించేందుకు కృషి చేయాలని అఖిల పక్షం నాయకులు జడ సత్యనారాయణ, కందునూరి ఈశ్వర్ లింగం లు కోరారు. మండల కేంద్రంలో ఎవిఆర్ పంక్షన్ హల్ లో శనివారం జరిగిన బీజేపీ జిల్లా కమిటి సమావేశానికి వచ్చిన ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ కు అఖిల పక్షం అధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం వద్ద గోదావరి జలాలు టేకులపల్లి మండలం లోని రోళ్ల పాడు వద్ద రిజర్వాయర్ నిర్మించి కొత్తగూడెం, పిన పాక, ఇల్లందు, డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల లలోని పంట భూముల కు సాగునీరు అందిస్తామని, ఫిబ్రవరి 16న 2016లో నాటి సీఎం, కేసీఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు శంకుస్థాపన చేసారన్నారు. అ తరువాత ప్రాజెక్ట్ డిజైన్ ను మార్చడం వలన ఈ ఐదు నియోజకవర్గాలకు ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని, గార్ల మండలం నుండి పాలేరు చెరువుకు వెళ్లి అక్కడ నుండి ఖమ్మం, వైరా అటువైపు నుండి ఏపీకి నీళ్లు వెళతాయన్నారు. గత నెల జూన్ 19న సీతారాం ప్రాజెక్టు రన్నర్ ను ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారని. టిఆర్ఎస్ ప్రభుత్వం నాడు ఆదివాసులకు గిరిజనేతరులకు ఏజెన్సీ మండలాలకు అన్యాయం చేసిందని గత బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాలను కాంగ్రెస్ పార్టీ చేయవద్దని, సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ మండలాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ఎంపి నగేష్‌ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు జె.వెంకన్న, రావూక విమల్ కుమార్ జైన్, ఎం.శాంతి కుమార్, వై.రాజశేఖర్, జి.దేవా తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు అనిల్ రావు దేశాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లలో అవకతవకలు జరిగాయని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు అనిల్ రావు దేశాయ్ విమ ర్శించారు. శని వారం మహబూ బాబాద్ జిల్లా లో హర్ష కళాశాల నందు వర్కింగ్ జర్నలిస్టు ల ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా నాయకుడు నాయిని ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు అనిల్ రావు దేశాయ్ పాల్గొని మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(డబ్ల్యూజేయూ) పనిచేస్తుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వర్కింగ్ జర్నలిస్టులు యూనియన్ భారతీయ మజ్దూర్ యూనియన్ మీకు అండగా ఉంటుందని తెలిపారు. సమస్యల పట్ల సానుకూలంగా పరిష్కరించేందుకు మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో జర్నలిస్టుల కాలనీలో జరిగిన అవకతవకలపై సంబంధిత అధికారుల తో మాట్లాడి గతంలో తీసుకొని జర్నలిస్టు ఇండ్ల ప్లాట్ల కోసం పోరాటం చేస్తామని, పనిచేసే జర్నలిస్టుల కు ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ అందే విధంగా కృషి జరుగుతుందని తెలిపారు యూనియన్ల పేరుతో విలేకరుల ఐక్యతను పలువురు దెబ్బతీయాలని చూస్తున్నారని ఈ విధానము సహేతుకమైనది కాదని హితవు పలికారు. రాబోయే కాలంలో వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లాలో పోరాటాలకు వెనుకడుగు వేసేది లేదని తెలిపారు. ఇప్పటికైనా జర్నలిస్టుల ఐక్యతను స్వాగతించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమన్ రెడ్డి, సంపత్, చంద్రమౌళి స్వామి, మహేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ-మరిపెడ

పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, రోజువారి కనీస వేతనం రూ.600 చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల అధ్యక్షులు పుల్లూరు దేవయ్య డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ల ఉకల్ గ్రామంలో కూలిరెట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎండనక వాననక చలికి భరించి రోజుకు 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రమిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న కూలీలకు శ్రమకు తగ్గ ఫలితం అందరం లేదని ప్రభుత్వ పాలకులు మారుతున్నారు. కాని రెక్కాడితే డొక్కాడని కూలీల బతుకులు మారడం లేదన్నారు. ్ర ప్రభుత్వం పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాల జీవో సవరించి కూలి రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తప్పెట్ల వెంకటయ్య, వీరమ్మ, రాములమ్మ, చెన్నమ్మ నరసమ్మ, లక్ష్మణ్, రామన్న, ప్రశాంత్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం వేమునూరు ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తూ పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు శని వారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ంలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులలో భాగంగా వేము నూర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బానోత్ భాగ్య, స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. వీరితోపాటు రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్, ఎదునూరి అశోక్, దారావత్ వీరన్న, జి మంజుల, జి శ్రీలత బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ అధ్యక్షతన వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.

60 కేజీల గంజాయి పట్టివేత

నాలుగు సెల్ ఫోన్లు, ఒక బొలెరో వాహనం స్వాధీనం

గంజాయి విలువ రూ.12 లక్షలు

మీడియా సమావేశంలో ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

నవతెలంగాణ-తొర్రూరు



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న 60 కేజీల ఎండు గంజాయిని తొర్రూరు పోలీసులు శనివారం పట్టుకున్నారు. శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు ప్రాంతం నుండి తెలంగాణకు గంజాయి తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముఠాను అరెస్టు చేశామన్నారు. ఒక బొలెరో వాహనంలో 60 కేజీల ఎండు గంజాయిని తరలిస్తున్న నలుగురి ముఠాను అరెస్టు చేశామన్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.12 లక్షలు ఉంటుందని, నిందితుల నుండి నాలుగు సెల్ ఫోన్లు, ఒక బొలెరో వాహనం స్వాధీనపరుచుకున్నామని, సదరు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ సంజీవ, తొర్రూరు ఎస్సై జగదీష్, డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అలుగు పారుతున్న తులారం ప్రాజెక్టు

నవతెలంగాణ-బయ్యారం:



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం తులారం ప్రాజెక్టు అలుగు పోసింది. మండల పరిధిలోని గౌరారం గ్రామపంచాయతీ వినోబా నగర్ గ్రామ సమీపంలోని తులారం ప్రాజెక్టు అలుగు పడడంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

భీముని పాదం వద్ద పర్యటకుల సందడి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని సీతానగరం గ్రామప ంచాయతీ కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధిగాంచిన భీముని పాదం జలపాతం వద్దకు గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పర్యాటకుల సందడి పెరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శనివారం దూర ప్రాంతాల నుండి పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణం లో పచ్చని ప్రకృతి మధ్య సందడి చేస్తున్నారు పర్యాటక కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

ఏజెన్సీ గ్రామాలను అప్రమత్తం చేసిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడా గ్రామపంచాయతీ పరిధిలో దొరవారి తిమ్మాపురం, నీలవంచ, గిరిజన ప్రాంతాలపై గూడూరు రెవెన్యూ అధికారులు దృష్టి కేంద్రీకరించారు కలెక్టర్ ప్రధానంగా వర్షాలు ఎక్కువ పడడంతో దొరవారి తిమ్మాపూర్ ఏజెన్సీ ఆదివాసిగూడానికి సత్సంబంధాలు తెగిపోతాయి కనుక ముందస్తుగా అప్రమత్తమైన అధికారులు అక్కడ గర్భిణీ స్త్రీని గూడూరుకు తరలించారు. గిరిజన రైతుల ఎవరు కూడా పొంగుతున్న వాగులు దాటవద్దని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, డిప్యూటీ తహసీల్దార్ కోమల మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు

గుంతల మయంగా భీముడు తండా రోడ్డు

శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అధ్వానంగా, గుంతల మయంగా భీముడు తండా రోడ్డు తయారైంది. మండలంలోని తొర్రూర్ పెద్ద దుబ్బ తండా శివారు కాచిగూడ నుండి భీముడు తండాకు వెళ్లే రోడ్డు పూర్తి అధ్వాన్న స్థితికి చేరుకుంది. రోడ్డు మొత్తం భారీ గుంతలుగా మారడంతో కనీసం కాలి నడకన వెళ్లలేని దుస్థితి నెలకొంది. మోటార్ సైకిల్ పై ప్రయాణించే అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారు. తండాలో ఉన్న వారికి ఏదైనా ఆపద వస్తే ఎమర్జెన్సీ ఏర్పడితే కనీసం అంబులెన్స్ రాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తండాకు శాశ్వతంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని తండా ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై


నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలో ప్రమాద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక సూచికల ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై రవి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్ల కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులను ఆదేశించారని, ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని తెలియ చేశారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా మండలంలో ప్రధాన వాగుల వద్ద ప్రమాదక హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం

భారీ కేడ్ల ఏర్పాటు

నవతెలంగాణ-గార్ల:



గత మూడు రోజుల నుండి మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో జననం అతలాకుతలం అయింది. శని వారం అల్పపీడన ప్రభా వంతో కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వర్షాల కారణంగా రాంపురం సమీపంలోని పాకాల చెక్ డ్యాంకు భారీగా వరదనీరు చేరుకోవడంతో చెక్ డ్యాం మీద నుండి పొంగి ప్రవహిస్తుండడంతో ఈప్రాంతం గుండా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెక్ డ్యాం వరదనీటి ఉధృతిని తహసీల్దార్ రవీందర్, ఎస్సై జీనత్ కుమార్‌లు పరిశీలించి ఈప్రాంతం గుండా రాకపోకలు నిలిపి వేస్తూ పోలీసులు భారీ కేడ్లు ను ఏర్పాటు చేసారు. వర్షాలు పూర్తి గా తగ్గేంత వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు ఎవరు రావద్దని సూచించారు. వరదనీటి ప్రవాహ ప్రాంతాలను వెళ్లిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిలో దిగవద్దని, ఫోటోలు తీసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు



భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక గోవింద్ నాయక్ సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆయా గ్రామాల్లో మతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కేంద్రంలోని మెరుగు వెంకటేశ్వర్లు తల్లి ఎల్లమ్మ, చౌటపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టపల్లి వెంకటేశ్వరరావు తండ్రి మంతుర్తి అశోక్ తండ్రి,



దేవిలాల్ తండాలో గుగులోతు మాన్య కూతురు ఐశ్వర్య కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రాంచందర్,చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు జనార్ధన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

జెడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించి ఆయన తనిఖీలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ద్వారా లబ్ధి చేకూరని వారికి వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి వెంటనే పనులు వేగవంతం చేసి పరిష్కరించాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట రమణ మరియు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో అమ్మమాట-అంగన్వాడి బాట

నవతెలంగాణ-ములుగు

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్టి కాలనీ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో ఇసిసిడే జరిపారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో వారు మాకు సహకరించినందుకు తల్లులను పువ్వులతో అభినందించారు. ఈ కార్యక్రమం లో



తల్లులు పిల్లలు, అంగన్వాడి ఆయా నాజీయ ఫర్హీన్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా బెల్టు షాపులకు మద్యం తరలింపు

పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని పలు వైన్ షాపుల యజమానులు గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యాన్ని యదేచ్ఛగా ఆటోలలో సరఫరా చేస్తున్నారు. మద్యం షాపు యజమానులు బెల్ట్ షాపుల వారికి ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్ చేసి అమ్మడంతో, బెల్ట్ షాపుల వాళ్ల మరింత అధిక ధరలకు మద్యాన్ని విక్రయించడంతో మందుబాబుల జేబులకు తూట్లు పడుతున్నాయి. ఇదంతా ఎక్సైజ్ అధికారులకు తెలిసే జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మామూళ్ల కారణంగానే దష్టి పెట్టడం లేదని



ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు దష్టి సారించింది గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

కాంగ్రెస్ పార్టీ నారక్కపేట గ్రామ అధ్యక్షుడిగా శ్రీపతి సుమన్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని శనివారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పైనాల అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలిపాక పైడి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షునిగా శ్రీపతి సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా వక్కల యోగేష్, దండెం రాజేష్, ఉపాధ్యక్షులుగా అడప రాజు, మురహరి కిరణ్, గజ్జి బాబు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షతన మేరుకు శివ, కిసాన్ సెల్ అధ్యక్షునిగా కత్తే రాజేందర్, బీసీ సెల్ అధ్యక్షుడిగా ఆడిచర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మామిడి కష్ణ, సహాయ కార్యదర్శిగా శ్రీపతి కుమారస్వామి, బుడిమే రమేష్, కోశాధికారిగా వడ్లూరి నాగబాబు, సలహాదారులు మెరుగు మల్లయ్య, వైద్యుల రాజిరెడ్డి, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో అజ్మీర శోభన్, మాజీ ఎంపీటీసీ గుండాల రాజకుమారయ్య, మాజీ ఉపసర్పంచ్ కత్తే రాజేందర్, బొడిగ కష్ణ, అత్తి నవీన్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్లపై, ఆవాస ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా కాలువలు తీసి నీటిని దారి



మళ్లిస్తున్నట్లు తెలిపారు. నీటి నిల్వ కారణంగా దోమలు, ఈగలు ప్రబలకుండా వాడవాడనా బ్లీచింగ్ పౌడర్ వెదజల్లి, అంటువ్యాధులు వ్యాపించకుండా పలు మందులు పిచికారి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్, ట్రాలీ సహకారంతో డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో ఈగల భారతి

భారీ వర్షాలు కురుస్తున్నందన మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి. ఇంటి సమీప ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి దోమలు ఈగలు పెరుగుదలను అరికట్టి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్యాధికారుల సూచనలను పాటించి ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

కిరాణం షాపులో చోరీ

నవతెలంగాణ-చెన్నరావుపేట

గుర్తు తెలియని దుండగులు కిరణం షాపు రేకులను పగల గొట్టి దొంగతనానికి పాల్పడిన ఘటన మండల పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన పటాన్ నాగులు కిరణం షాపు వెనుక భాగాన రేకులను పగలగొట్టి లోపలికి చొరబడి అందులో ఉన్న విలువైన వస్తువులను, పదివేల నగదును దొంగిలించినట్లు తెలిపారు. చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనపురసాంగించే అతడు ఆర్థికంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని కోరారు.

తిరుపతిలో ములుగు జిల్లా విద్యార్థుల ప్రతిభ

నత్య పోటీల్లో సంవిద పటేల్‌కు అవార్డు

నవతెలంగాణ-ములుగు



తిరుపతి నగరంలో భారత ప్రభుత్వ సాంస్కతిక మంత్రిత్వ శాఖ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సజనాత్మక, సాంస్కతిక సమితి అమరావతి, తిరుమల తిరుపతి దేవస్థానం వారు 24వ వార్షిక పద్య నాటకములు, సాంఘిక నాటికలు శాస్త్రీయ జానపద బంద నత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ములుగు పట్టణానికి చెందిన తపస్వి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో విద్యార్థులు ములుగు పట్టణానికి చెందిన రేండ్ల స్వాతిరాజు దంపతుల కూతురు రేండ్ల సంవిద పటేల్, రమేష్-రమ్య దంపతుల కూతురు జోషిత, తదితరులు నత్య ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అభినయ ఆర్ట్స్,హనుమ అవార్డ్స్ ప్రతినిధులు ఆ విద్యార్థులకు మెమొంటో అవార్డు సర్టిఫికెట్లు అందజేశారు. కాగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులు పాఠశాల అధ్యాపక బందం సంవిధ పటేల్ జోశితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శ్వేత,మలిశెట్టి నాగేంద్ర, ప్రోగ్రాం అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏకిలో చేర్చాలి

నవతెలంగాణ-నర్సంపేట

ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కేటగిరిలోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఇన్‌చార్జి శానబోయిన రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్ బీ.రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లు సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. చేపలు పట్టే వృత్తిలో ఉన్న ముదిరాజ్, ముతరాశి, తెనుగోళ్ల ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్‌లను నోచుకోలేకపోతున్నారన్నారు. అత్యధికంగా జనాభా కలిగి వెనుకబడిన ముదిరాజ్‌లను బీసీడీ ఉండడం వల్ల అవకాశాలకు నోచుకోలేకపోతున్నామన్నారు. బీసీ ఏ కేటగిరిలోకి మార్చడం వల్ల ముదిరాజ్‌లకు సముచిత అవకాశాలు దొరుకుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.2009 ఫిబ్రవరి 19న జీవో 15 ప్రకారం బీసీ ఏలోకి పునరుద్ధరణ చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలోని అభయహస్తంలో పేర్కొన్న ప్రకారం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులు నగదు బదిలీ చేసి



ముదిరాజ్‌ల వృత్తిని రక్షించాలన్నారు.చెరువు, కుంటలపై ముదిరాజ్‌లకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని, త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు పోల్ అమర్ చంద్, నూనె నర్సయ్య, పల్లె రమేష్, విజయరామరావు, నాయిని వేణుచంద్, మోటం రవి, వేమ స్వామి, బోళ్ల స్వామి, కొలువుల వెంకన్న, పొలబోయిన కట్టయ్య, రవి పాల్గొన్నారు.

వరంగల్ : మత్స్యకారుల అభివద్ధిని దష్టిలో ఉంచుకుని రాష్ట్ర మత్స్య అభివద్ధి బోర్డు నెలకొల్పాలని వరంగల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగరబోయిన ఉమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ముదిరాజ్‌లు ర్యాలీ నిర్వహించి, తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజ నీకాంత్ ముదిరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో చొప్పరి సోమన్న, ముదిరాజ్, ఎన్నారై రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్, నర్ర ప్రతాప్, సిరబోయిన వాసుదేవ్, రావుల రాజేష్, బోళ్ళ కుమారస్వామి, బొజ్జ కుమార్ స్వామి, మేకల కుమార్, సూరయ్య, సారయ్య, గీకూరు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : చెరువులు కుంటలపై ముదిరాజ్‌లకే సంపూర్ణ హక్కులు ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు చొప్పరి సోమన్న, ఎన్నారై రాష్ట్ర అధ్యక్షుడు శానబోయిన రాజ్ కుమార్ నాయకులు నర్ర ప్రతాప్, సిరబోయిన వాసుదేవ్, రావుల రాజేష్, బోళ్ల కుమారస్వామి, బొజ్జ కుమారస్వామి, మేకల కుమార్, సూరయ్య, సారయ్య, సారంగపాణి పాల్గొన్నారు.

నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షుడు మోతే రమేష్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మోతే రమేష్ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక సభలో రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం మోతే రమేష్‌ను ములుగు జిల్లా అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా మోతే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో అనేక



వేదికలపై పాటలు పాడుతూ పల్లెలు తిరుగుతూ ప్రజలను చైతన్య పరిచిన కళాకారులకు గత ప్రభుత్వం సాంస్కతిక సారధి స్థాపించి 550మందికి కళాకారులకి అవకాశం కల్పించి నట్టుగా గుర్తు చేశారు. కానీ ఇంకా స్వరాష్ట్రం కోసం తపించిన కళాకారులు వేలది సంఖ్యలో ఉన్నారని, తమకు అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తూ కళాకారుల తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కళాకారులకు అండగా ఉంటామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అనడంతో కళాకారుల్లో ఆశలు చిగురించా యన్నారు. కలనే నమ్ముకున్న కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అనువోజ్ వెంకన్, కళా రాజేశ్వరరావు, సుధాకర్, తండా సదన్న, బత్తుల ఉపేందర్, రాజేందర్, చుంచు రాజేందర్, నేదురి స్రవంతి, కిరణ్, చిన్ని, మల్లయ్య, చిరంజీవి, నవీన్, లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్, ఎంపీడీవో, డీఎంహెచ్‌వో విస్తృత పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సుమన వాణి అన్నారు. శనివారం మండలంలోని జంపన్న వాగు పరిసర ప్రాంత,



లోతట్టు ప్రాంత గ్రామాలు పడిగాపురం, వెంగళాపురం, చింతల్ క్రాస్, కాల్వపల్లి, ఊరట్టం, తూ ముల వాగు, గ్రామాలలో విస్తతంగా పర్యటించారు. వారి పరిస్థితిలను అడిగి తెలు సుకున్నారు. జంపన్న వాగు ప్రవాహాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో రెండు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వంగి పోయిన చెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రవహిస్తున్న వాగులను గాని చెరు వులను గాని దాటొద్దని సూచించారు.కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శి సునిత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిపై సమావేశం



నవతెలంగాణ-తాడ్వాయి

పాఠశాలల అభివద్ధిపై విద్యాలయాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచాలన్న లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం పాఠశాలల్లో వారితో సమావేశాలను విధిగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలలో మండల వ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల, పాఠశాలల చైర్మన్లతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్ పాఠశాలలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ అర్షం రాజు, కమ్యూనిటి మొబలైజేషన్ ఆఫీసర్ సాంబయ్యలు హాజరయ్యారు. సమావేశంలో విద్యార్థుల హాజరు, బేసిక్స్(చదవడం రాయడం, చతుర్విధ, ప్రక్రియలు) విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్న భోజనం, నాణ్యత, శుభ్రంగా ఉండాలని తల్లిదండ్రులు సూచించారు. ఊరు మనబడి పనుల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం, నోడల్ అధికారి రేగ కేశవరావు, హెచ్ఎంలు గోరంట్ల రాజేష్, పద్మ, సరోజన, రమేష్ మిగతా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట-అంగన్‌వాడీ బాటలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-నర్సంపేట

అమ్మ మాట-అంగన్‌వాడీ కార్యక్రమంలో శనివారం అక్షరాభ్యాసం చేయించారు. శనివారం పట్టణంలోని అంగన్‌వాడీ-4 కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులకు కొత్త పలకలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పాఠశాల టైమ్ టేబుల్



ప్రకారం నిర్వహిస్తున్నామని తెలిపారు. 35 మంది పూర్వ ప్రాథమిక విద్యా పిల్లలకు యూనిఫామ్, ఒక పూట భోజనం, కోడిగుడ్డు, స్నాక్స్‌తో పాటు ఆట పాటలతో విద్యను నేర్పిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను పంపించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యురాలు క్యాతం తేజశ్రీ, అంగన్‌వాడీ టీచర్ ఎండీ.గౌసియా, ఆయా సునిత తదితరులు పాల్గొన్నారు.

అప్పల్రావుపేట ఉన్నత పాఠశాలలో ఐఎఫ్పీ సేవల ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలకు సమకూర్చిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డివైజెస్(ఐఎఫ్పీ) ఏర్పాటు పూర్తవడంతో నెక్కొండ మండలం అప్పల రావు పేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో లాంఛనంగా శనివారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ ప్రారంభించారు. గత విద్యా సంవత్సరం రూ.10.35 లక్షల వ్యయంతో పాఠశాలలకు పంపిణీ చేసిన ఐఎఫ్పి (డిజిటల్ డివైసెస్) ద్వారా విద్యార్థులకు బోధన



అందుబాటులోకి తీసుకొచ్చారు. 8 నుండి 10 తరగతుల విద్యార్థులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉపాధ్యాయులు బోధన చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా తరగతి గదులకు తలుపులు కిటికీలు అమర్చలేకపోవడంతో ఆలస్యమైందని, పెండింగ్ పనులు పూర్తవడంతో నేటి నుంచి ఐఎఫ్పి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, రవీంద్ర నాథ్, గీత, యాదయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, రమేష్‌తో పాటు గ్రామస్తులు వడ్డే సురేష్, ఊదుగుల వెంకటేశ్వర్లు, భవాని, యాకయ్య, దుండి మహేశ్వరి, కనకతార, జ్యోతి, సూరయ్య పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓను అభినందిచిన బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ఆరోగ్యశాఖ అధికారుల పనితీరుకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముగ్ధులయ్యారు. శనివారం ఫోన్‌లో వారిని అభినందించి ప్రోత్సహించారు. దినపత్రికల ద్వారా ములుగు డిఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అంకితభావంతో కూడిన పనితీరును గవర్నరు దత్తాత్రేయ తెలుసుకున్నారు. 11గిరిజన కుటుంబాలకు మందులు, దోమతెరలు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసేందుకు ములుగు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అల్లెం అప్పయ్య 16కిలోమీటర్లు కాలినడకన వాజేడు మండలంలోని మారుమూల గ్రామానికి వెళ్లారు. ఈ విషయాన్ని తెలుసుకుని ఎంతో సంతోషించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్యతో ఫోన్‌లో మాట్లాడి, ఆయన విధినిర్వహణను మెచ్చుకుని, ఉజ్వల భవిష్యత్తుకు హదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తన అనుభవాన్ని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య ఫోన్‌లో గవర్నర్‌కు వివరించారు.

సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో క్విజ్ పోటీలు

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో విద్యార్థులలో సజనాత్మకతను, నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి వారాంతంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శనివారం క్విజ్ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏరువా కవితారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్విజ్ పోటీల



కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారికి మెరిట్ సర్టిఫికెట్లతో పాటు బహుమతులు ప్రదానం చేసినట్టు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పాఠశాల డైరెక్టర్స్ బొల్లం రవి, కందాల రమేష్, సానికొమ్ము వెంకటప్పరెడ్డి, ఏళ్ల మధుసూదన్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కాటాపూర్ మాజీ సర్పంచ్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లంజపెల్లి నర్సయ్య తల్లి వెంకటమ్మ (100) ఉదయం తెల్లవారుజామున మృతి చెందారు. వెంకటమ్మ మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రవి గౌడ్, తెలంగాణ కలుగుత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ



మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు మద్దూరి రాములు, సీనియర్ నాయకులు పల్నాడు సత్యం, ములుగు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మద్దూరి రాజు, యూత్ నాయకులు మరి నరేష్, రామారావు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు తమ ప్రగడ సానుభూతి తెలిపారు.

మేడారం సమ్మక్క పూజారి ముత్తయ్య మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క పూజారి మల్లెల ముత్తయ్య (50) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముత్తయ్య రాత్రి తీవ్ర అస్వస్థకు గురికావడంతో ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాటు చేస్తున్న సమయంలో ఇంట్లోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ముత్తయ్యకు కూతురు, కొడుకు ఉన్నారు. పూజారి ముత్తయ్య మృతితో మేడారంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

సైన్స్ ఫెయిర్‌లో 'శ్రీవర్ష' ప్రతిభ

నవతెలంగాణ-ములుగు

మండలంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని ర్యాకల శ్రీవర్ష ప్రతిభ కనబరిచి ప్రాథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శోభా రాణి, అధ్యాపకులు ప్రతిభ కనబరి



చిన విద్యార్థులతో పాటు శ్రీవర్షను ప్రత్యేకంగా అభినందించి బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సైన్స్ ఫెయిర్, క్విజ్ పోటీల్లో రాణించాలని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ- ములుగు

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని వాగులు ఉదతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ములుగు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందు వలన అడవులలో నుండి వచ్చే చిన్న చిన్న వాగులు ఉప్పొంగి వేగంగా ప్రవహిస్తున్నాయని, మారుమూల ప్రాంతాల ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. కొన్ని చోట్ల



వాగులు రోడ్లు, బ్రిడ్జిపైకి ఎక్కి ప్రవహించే అవకాశం ఉన్నందున వాటిని కాలి నడకన దాటే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, పాములు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రుణమాఫీ పొందిన వారికి వెంటనే నూతన రుణాలు

పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణమాఫీ పొందిన రైతులకు వెంటనే నూతన రుణాలను అందిస్తామని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. మొదటి విడత రుణమాఫీ పొందిన వారిలో 98మంది రైతులు సుమారు 32,12,428 రూపాయల



రుణమాఫీ లబ్ధి పొందినట్టు తెలిపారు. మాఫీ వర్తించిన రైతులందరికీ బ్యాంకును సంప్రదించి కొత్త రుణాలు తీసుకోవాలని సూచించారు.

అరెస్టులతో ప్రశ్నించే గొంతుకను ఆపలేరు

బీజేవైఎం మండల అధ్యక్షుడు సుదగాని ప్రమోద్‌గౌడ్

నవతెలంగాణ-నల్లబెల్లి

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని ధర్నా చౌక్‌లో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి నల్లబెల్లి యువమోర్చా మండల అధ్యక్షుడు సుదగాని ప్రమోద్ గడ్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌కి వెళ్తారని ముందస్తు సమాచారంతో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. అక్రమ



అరెస్టులతో ప్రశ్నించే గొంతుకులను ఆపలేరని అన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు బీజేపీ తరఫున భారతీయ యువ మోర్చా పోరాడుతూనే ఉంటుందన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్‌గౌడ్, యువమోర్చా మండల కార్యదర్శి లోకేష్ పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-చెన్నరావుపేట

చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనంపై వున్న సెంట్రిపోస్ట్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, దర్యాప్తు ఉన్న కేసుల వివరాలను ఎస్సై అరుణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ పలు కేసులకు సంబంధించిన కేసు డైరీలను పరిశీలించారు. సీపీ వెంట నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ ఉన్నారు. అనంతరం 16చింతలతండాలో ఇటీవల మర్డర్ జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించి మతుల కుటుంబ సభ్యులతో, గ్రామస్థులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.



ప్రజలకు అందుబాటులో ఉండాలి

మున్సిపల్ కమిషనర్ జోనా

నవతెలంగాణ-పర్వతగిరి

భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు మున్సిపల్ వార్డు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా ఆదేశించారు. వర్ధన్నపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బందితో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు నాళాలను, గుంతలను, కూలిపోయే స్థితిలో ఉన్న గహాలను,మట్టి గోడలను పరిశీలించి సమస్య పరిష్క రించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఇన్చార్జి మేనేజర్ కిరణ్, ఇన్చార్జి రెవెన్యూ అధికారి శ్రావణ్ కుమార్, కాసర్ల అయిలయ్య,శంకర్, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ సాయికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మెట్టు సాయికుమార్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాక ఓంప్రకాష్, పాక వెంకటేశ్వర్లు వరంగల్ నగర అధ్యక్షుడు లక్ష్మణ్ పిఎసిఎస్ డైరెక్టర్ దామెర శ్యామ్, జాజుల రమేష్, తదితరులు హాజరై సాయికుమార్ కు పూల బొకే అందించి, శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి కోరారు. తడిసిన కరెంట్ స్థంబాలను, తడిసిన చేతులతో స్టార్టర్లు, మోటార్లు ముట్టుకోరాదన్నారు.విద్యుత్‌లైన్‌కు తగులుచున్న చెట్లను,పార్కులలోగాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదని తెలిపారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోవద్దని, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని,క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని చెప్పారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో వెంటనే సంబంధించిన అధికారి జే ఎ ఎం, ఏఎల్ ఎం,ఎల్ ఎం,లేదా సంబంధిత ఏ ఈ దష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గోదావరి నీటి ఉధృతి పెరిగింది

అన్ని శాఖల అధికారులకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాం.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని ఆయన కోరారు.భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, సరస్సులలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల కోసం వెళ్ళవద్దని, పొంగి పొర్లుతున్న వాగులు వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. పై రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధతి పెరిగిందని, జిల్లాలోని ఏజెన్సీ మండ లాలకు సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించ వద్దనితెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైన జిల్లా యంత్రంగం అప్రమత్తంగా ఉందని, అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాలని సూచించామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.జిల్లా ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

గర్భిణులను నిశితంగా పరిశీలించాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

గర్భిణీ స్త్రీలను అందరినీ తరచుగా కలసి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ అన్నారు. శనివారం ముగ్దుంపురం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఏ ఎన్ సి క్లినిక్ అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు నిరంతరం గ్రామాలలో తిరిగినిర్దేశించిన టార్గెట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర కేంద్రాలలో కూడా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది అనునిత్యం అప్రతంగా ఉండాలన్నారు. ఏ ఎన్ సి క్లినిక్ సందర్భంగా పలు కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సరోజ, ఎంఎల్ హెచ్ పి లు సహజ, భవాని, దయకుమారి, సూపర్ వైజర్ సువార్త, వైద్య సిబ్బంది రాజకుమారి, శ్వేత, కాంతి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైడ్ కాలువలను పునర్నిర్మించాలి..



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల వేసిన సీసీ రోడ్డు కారణంగా సైడ్ కాలువలు పూర్తిగా నిండడంతో ఇండ్లలోకి భారీగా వరద నరు చేరి బురదమయమైన బాధితులను కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి భవిష్యత్ కార్యాచరణ లేకుండా లాభార్జనే ధ్యేయంగా ఇష్టానుసారంగా సీసీ రోడ్లు నిర్మించి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం జరిగే ముందే సైడ్ కాలవలు నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. తక్షణమే సైడ్ కాలవలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంట్లోకి నీళ్లు వచ్చిన భూపతి వీరన్న కుటుంబాన్ని పరామర్శించి వారిని వారి కొడుకు దగ్గరికి హైదరాబాద్ కు వెళ్లడానికి వారికి సంబంధించిన వస్తువులను ట్ర్యాలీ ఆటో లో ఎక్కించడానికి కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు సహకరించి పంపించారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని సైడ్ కాలువలు నిర్మించి లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లకు రక్షణ కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు పోగుల అశోక్, ఊడుగుల రాజు, కుక్కల రాజు, సతీష్, గుల్లపల్లి మధు, గుడిగంటి అనిల్, ఈరమల రాజు, సమ్మెట కష్ణ. తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-పర్వతగిరి

భారీ వర్షాల కారణంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబ్బంది దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శంకర్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో చేయాల్సిన ముఖ్యమైన పనులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో దోనికెల రమేష్ (38) కాలేయ వ్యాధితో చికిత్స పొందుతూ ఎంజీఎంలో శనివారం మృతి చెందగా వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మతుని కుటుంబ సభ్యులకు రూ.4వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో గౌడ కుల పెద్దమనిషి యాదగిరి, రాజేంద్రప్రసాద్, కారోబార్ బాబు, వెంకన్న, కుమారస్వామి, రమేష్, బచ్చయ్య కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ-ఖానాపురం

మంగళవారి పేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విధులు నిర్వర్తించిన కష్ణమూర్తి, వాగ్య, రమేష్ లు బదిలీ వెళుతుండడంతో ప్రధానోపాధ్యాయులు మంజుల అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల విధి నిర్వహణలో బదలీలు సహజమని అన్నారు. ఉపాధ్యాయులుగా మంగళవారిపేట పాఠశాలలో ఉన్నతమైన సేవలు అదించిన వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, అరుణ, బిక్షపతి, అంగన్వాడి టీచర్ కష్ణవేణి, పాఠశాల వివో అధ్యక్షురాలు సప్న తో పాటు తదితర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | జులై 21, 2024 | www.navatelangana.com

చైర్మన్ జంగా రాఘవరెడ్డిని సన్మానించిన టీఎన్జీఓస్ నాయకులు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్,గ్రోవర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల రుణం తీర్చుకునేందుకు రైతు బిడ్డగా నాకు సేవా చేసే అవకాశం వచ్చింది అని అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, మొయిజ్,లక్ష్మి ప్రసాద్, రాజేష్ ఖన్నా, రియాజ్, నాగరాజు, సదయ్య,సురేందర్ తదితరులు జంగా రాఘవరెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ బడులను కాపాడుకోవాలి



నవతెలంగాణ-నడికూడ

ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన, మెరుగుపరుచుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల మీద ఉందని ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశంలో చర్లపల్లి పీఎస్ హెచ్ఎం అచ్చ సుదర్శన్ అన్నారు. శనివారం తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం పాఠశాల స్థితిగతులను విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వసతులను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కందికట్ల రమా, బాబురావు, మామిడాల శ్రీనివాస్ రెడ్డి, కట్ల సిద్ధారెడ్డి, మహమ్మద్ షరీఫ్, ముష్కె రాము, శీలం దేవేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధిపథంలో ముందుకు వెళ్లి, విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణిస్తారని నడికూడ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.హనుమంతరావు అన్నారు. శనివారం జెడ్పీహెచ్ఎస్‌లో తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పి.జయ, ఎల్.శివ చేతన్, ఆర్.సుమలత, జి.శ్రీనివాస్ రెడ్డి, డి.శ్రవణ్‌కుమార్,ఎన్.తిరుపతి, సుభాని, శివకుమార్‌లు పాల్గొన్నారు.

ఆత్మకూరులో 22.3 మి.మి వర్షపాతం

నవతెలంగాణ-ఆత్మకూరు

బంగాళాఖాతం అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం మండలంలో 22.3 మి.మి వర్షపాతం నమోదు అయినట్లు తహశీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడురోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతుందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సూచించారు.

కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-దామెర

మండలంలోని దమ్మన్నపేటకు చెందిన గంకిడి బుచ్చిరెడ్డిని కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండు సారయ్యలు నియమించారు. ఈ సందర్భం గా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం ఏ పదవిని అప్పగించిన చిత్తశుద్ధితో పనిచేస్తామని అన్నారు.

నేడు గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ఆవరణలో గల సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు శనివారం తెలిపారు. ఉదయం కాగడ హారతి, 108 కళాశాలతో పంచామత అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్న హారతి, సాయంత్రం 6 గంటలకు ధూప హారతి, భజనలు, పల్లకి సేవ, పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కష్ణమాచార్యులు తెలిపారు. శ్రీ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆత్మకూరు : షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడతాయని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమాడ్ల చంద్రారెడ్డి తెలిపారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి ఏడు మాదిరిగానే గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నదానం కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరభ్యాసం కార్యక్రమాలు







నవతెలంగాణ-నడికూడ

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నడికూడ మండల కేంద్రంలోని నాలుగవ సెంటర్ అంగన్వాడి టీచర్ నారగాని అనిత విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడి సెంటర్ లోనే అందుతుందని, వారి భవితకు పునాది వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించి, వారి మానసిక, శారీరక, ఎదుగుదలకు ఎంతో దోహదపడు తుందని అన్నారు. ప్రీ స్కూల్ ప్రాముఖ్యతను వివరించి, ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లి దండ్రులు, ఆయా తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం అంగన్వాడి పిల్లలకు అంగన్వాడి టీచర్ షరీఫా బి సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. మూడేళ్ల నుండి ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్త సునీత, తల్లులు పాల్గొన్నారు.

సుబేదారి : అంగన్వాడీ లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించామని అంగన్వాడీ టీచర్ మాలతి తెలిపారు. 50 డివిజన్ రెవెన్యూ కాలని లో సామూహిక అక్షరాభ్యాసాలు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థాను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా విధానం లో మార్పు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించిన ప్రకారం ఈ కార్యక్రమాలు చేస్తున్నామని అంగన్వాడీ టీచర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపు మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా డి డబ్ల్యూ ఓ మధురిమ ఆదేశానుసారంగా సూపర్వైజర్ రాజ్యాలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక అక్ష రాభ్యాసాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ . ప్రవిణిరెడ్డి, అనిత, గోవిందు, కుమార్, దాసరి శ్రీనివాస్, పిల్లల తలితండ్రులు, వారనాసీ. మమత, నరేష్, మొదు సరిత, సురేష్, అంగన్వాడి టీచర్, బరిగేల, మాలతి,కవిత, పాల్గోన్నారు.

జాతీయ ఓబిసీ 9వ మహాసభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జాతీయ ఓబీసీ 9వ మహాసభ కరపత్రాన్ని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 7న పంజాబ్ లోని అమృతసర్‌లో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ బాధ్యులు నరేష్, రమేష్, సురేష్, నాగా ర్జున, శ్రీ శేలం, సాయి, శ్రీకాంత్, రాజుకుమార్ పాల్గొన్నారు.

తెగిన తాత్కాలిక రోడ్డును పరిశీలించిన తహశీల్దార్



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మ కూర్ గ్రామ శివారులో ఉన్న బ్రి డ్జి కొత్తగా నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికమైన రోడ్డును ఏర్పాటు చేసినది తెగిపోవడంతో అట్టి బ్రిడ్జి వద్దకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ జి.నాగరాజు, ఐబి డిఈ శ్రీనివాస్, ఎంఆర్ఐ హేమానాయక్ పరిశీలించారు.రాబోయే రెండు మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ రోడ్డు నుండి ప్రజలు ఎవ్వరు ప్రయాణించవద్దని ఈ రోడ్డును నిలుపుదల చేయడం జరిగిందని ప్రజలందరూ సహకరించ వలసిందిగా కోరారు.

విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జ్ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

లయన్స్ క్లబ్ జనగాం సూర్య ఆధ్వర్యంలో నెల్లుట్ల పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్స్, బ్యాడ్జ్, బిస్కెట్ లు పంపిణి చేయడం జరిగింది. శనివారం లయన్ ఎస్.జయలత జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ జనగాం సూర్య ఆధ్వర్యంలో నెల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్స్, బ్యాడ్జ్, బిస్కె ట్ లు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రీజినల్ చైర్మన్ లయన్ రవీందర్ రెడ్డి, అధ్యక్షులు లయన్ నల్ల యాదగిరి, సెక్రటరీ లయ న్ యెల్ల సతీష్, ట్రెజరర్ లయన్ బెజ్జం రమేష్, పాస్ట్ ప్రెసిడెంట్ బానోత్ రవీనాయక్, లయన్స్ క్లబ్ సూర్య మిత్రులు పాల్గొన్నారు.



రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ అమలు చేయడంలో పెట్టిన షరతులతో చాలా మంది రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గణపురం మండలంలోని సొసైటీ లో ఏ ఒక్క రైతుకు రుణమాఫీ జరగలేదన్నారు జిల్లా కలెక్టర్ స్పందించి ,చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రాజకీయలు పక్కనపెట్టి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో పోరాడాలని అన్నారు. లేని పక్షంలో ఆగస్టు15 తర్వాత రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ ని పరిగణలోనికి తీసుకుంటే సొసైటీ రైతులందరూ అర్హత పొందుతారన్నారు బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం (కెసిఆర్) అమలు చేసిన రుణమాఫీ ని పరిగణలోకి తీసుకుంటే 2021-2022 లో సుమారు రెండు కోట్ల రూపాయలు 3 విడుతలుగా మాఫీ జరిగిందని అప్పటికి రెన్యూవల్ అగ్రిమెంట్ అయితే అందరు అర్హత పొందుతారన్నారు గతంలో ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మట్టేవాడ క్లస్టర్ లో జగన్ నాయకులగూడెం అంగన్వాడి సెంటర్లో అమ్మ ఒడి అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా శనివారం అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులకు ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనిత, అంగన్వాడి టీచర్ భారతి లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-గూడూరు

ఇటీవల బదిలీపై అయోధ్య పురం కాంప్లెక్స్ పరిధిలో వివిధ పాఠశాలల గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసే ఇటీవల బదిలీపై వెళ్లిన వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికీ కాంప్లెక్స్ తరపున ఆత్మీయ వీడ్కోలు , ఘన సన్మానం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యాభివద్ధి కోసం ఎంతో శక్తి వంచన లేకుండా కషిచేసి చేశారన్నారు.అదేవిధంగా బదిలీపై మన కాంప్లెక్స్ పరిధిలో వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసి విద్యార్థుల విద్యాభివద్ధి కోసం కషిచేసి చేయాలని వత్తి ధర్మాన్ని నిబద్ధతతో పాటించి మన జిల్లాలో మన కాంప్లెక్స్ ఉత్తమంగా ఉండేలా కషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వై వెంకటయ్య , సాహిద్ అలీ, చంద్రమౌళి. గట్టు వేణు, గోపీనాథ్ జగదీష్ , రాజు, రమేష్, కోటి లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల:

గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలిన మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఉప్పరపెల్లి వెంకటేష్ కుటుంబానికి శనివారం తహశీల్దారు రవీందర్,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎస్సై జీనత్ కుమార్ లు 15 కిలో ల బియ్యాన్ని అందజేశారు.వర్షాల కారణంగా శిధిలావస్థకు చేరుకున్న ఇండ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరదనీటి ప్రాంతాలకు ప్రజలు వెళ్ల వద్దని సూచించారు. అత్యవసరం అయితేనే ఇండ్ల నుండి బయటకు రావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు రావూరి వెంకట్రామయ్య, భాగం లోకేశ్వరావు, కట్టా శ్రీనివాస్, నాయకులు బి.నాగేశ్వరరావు, పి.కిషన్ తదితరులు ఉన్నారు.



శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో రెడ్ కలర్ డే సంబరాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో రెడ్ కలర్ డే సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. శనివారం స్థానిక కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య విద్యాలయంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల రెడ్ కలర్ డే సంబరాలు ఆనందోత్సాహాల మధ్య కోలాహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మరో మాట్లాడారు ప్రీ ప్రైమరీ పిల్లల్లో ప్రాథమిక రంగుల భావన వారి మదిలో బలంగా నాటుకు పోయే విధంగా ప్రతి మాసం ఒక కలర్ యొక్క భావన ఏర్పరచడం అనే లక్ష్యంగా ఈ మాసంలో రెడ్ కలర్ డే కార్యక్రమం జరపాలని, అందుకోసం పిల్లల్ని ఎరుపు రంగు దుస్తులలో మరియు ప్రతి గహంలో లభ్యమయ్యే ఎరుపు రంగు వస్తువులను తెప్పించి ప్రతి ఒక్క విద్యార్థికి వస్తు యొక్క పేరు ఆ రంగు కచ్చితంగా తెలుసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించి అందరి విద్యార్థులలో రంగు యొక్క భావనను ఏర్పరిచిన తర్వాత చాలా సంతోషంగా కేరింతలు కొట్టారు అన్నారు పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరపడం ద్వారా పిల్లలు నూతన ఉత్తేజంతో ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తుకి మంచి పునాది వేసుకోవడానికి ఇది ఒక సదవకాశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , శ్రీవిద్య , డీజీఎం చేతన్ , కోఆర్డినేటర్ కష్టారావు , డీన్ నరేష్ , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షహనాజ్ మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

విద్యార్థులు ఫ్రూట్స్ పై అవగాహన కలిగి ఉండాలి

ఘనంగా ఫ్రూట్స్ డే

వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ రమేష్

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు ఫ్రూట్స్ పై, అవి తింటే కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక వికాస హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అన్నారు. డివిజన్ కేంద్రం లో ఉన్న వికాస్ పాఠశాలలో శనివారం ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు సేపు, అరటి , జామ, కివి, డ్రాగన్, అవకాడో, ద్రాక్ష , నారింజ, పైనాపిల్, దానిమ్మ,



పూచ్చకాయ వంటి అనేక రకాల పండ్లను తీసుకొని వచ్చి అందంగా అలంకరించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకి ఫ్రూట్స్ తినడం వల్ల పిల్లలకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. ఏ ఏ పండు తింటే ఏ ఏ విటమిన్స్ లభిస్తాయో, ఏ ప్రయోజనం కలుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాతా వరణ మార్పు ల వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తీర్చ డానికి విటమిన్ సి ఎంతో అవ సరమని ఇది పండ్ల ద్వారా సహజంగా లభిస్తుందని కావున అధికంగా పండ్లు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవా లని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, డైరెక్టర్స్ కెవి రెడ్డి, శ్రీలత , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుడి కి అందజేత

నవతెలంగాణ-గార్ల:



గత మార్చి నెలలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడి కి అప్పగించిన ఘటన శనివారం మండలంలో జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం బజార్ కు చెందిన తాళ్లూరి కొండల్ రావు ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ గా పని చేస్తూ సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు.సిఈఐఆర్ యాప్ ద్వారా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు స్థానిక పోలీస్ స్టేషను లో పిర్యాదు చేయగా దర్యాప్తు చేసి బాధితుడు కొండల్ రావు కు అందజేశారు. ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న నట్లయితే ఫోన్ కొనుగోలు కు సంబంధించిన బిల్లు కు సంబంధించిన రశీదు లతో మి సేవా లో దరఖాస్తు చేసి స్థానిక పోలీస్ స్టేషను లో పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది బాలకష్ణ, శ్యామ్ కుమార్,శ్వేత తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరాలు

నవతెలంగాణ-గూడూరుత

అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గల భూపతి పేట గ్రామపంచాయతీ పరిధిలో కారంపొడి తండా, ఏజెన్సీ మారుమూల గ్రామమైన శ్రీ హనుమాన్ తండాలలో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి యమున గ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు ఈ వైద్య శిబిరంలలో 76 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఐదుగురు జ్వర పిడుతులను గుర్తించి రక్తనమునాలను సేకరించారు ఈ సందర్భంగా వైద్య అధికారి యమునా మాట్లాడుతూ ఈ వర్షాకాలం సిజినల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వేడి చేసి చల్లార్చిన నీరుని మాత్రమే తాగాలని సూచించారు ఈ వైద్య శిబిరంలో . ఎం సి హెచ్ ఎస్ డాక్టర్ దేవేందర్, మట్టేవాడ పల్లెదవాఖాన డాక్టర్ నరేశ్.హెల్త్ అసిస్టెంట్ లు సర్దార్ బాబు,నరేందర్ రెడ్డి లాబీటెక్నిషన్ కష్ణ, ఏఎన్ఎం కవిత,స్టాఫ్ నర్స్ రజిత మరియు ఆశా కార్యకర్తలు గ్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్యఆరోగ్యశాఖాధికారి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి ని శనివారం భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్ మధుసూదన్. సందర్శించడం జరిగింది. గత మూడు రోజుల నుంచి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో. వైద్య సిబ్బందిని. వైద్యా శాఖ ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ. అందరూ వైద్య సిబ్బంది కూడా. ప్రజలకు అందుబాటులో ఉండాలని. ముఖ్యంగా. వ్యాధులు సమీపిస్తున్న సమయంలో మలేరియా డెంగ్యూ. జ్వరాల గురించి. గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలని. ఆదేశించారు. దోమల వ్యాప్తి అరికట్టడం కోసం. వారంలో తప్పనిసరిగా రెండు రోజులు. మంగళవారం శుక్రవారం. అన్ని గ్రామాలలో. డ్రైడే కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని. వైద్య శిబిరాలు. వారంలో నాలుగు రోజులు. తప్పనిసరిగా నిర్వహించాలని. స్థానిక వైద్యాధికారి డాక్టర్ పూనెం రామారావు కు తెలియజేశారు. ఆయన వెంట డాక్టర్లు ఎస్ విజయకుమార్ రఘురాం హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ వైద్య సిబ్బంది ఉన్నారు.

అనారోగ్యంతో ఏఎన్ఎం మృతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్‌మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన ముత్తారం మండలం బోర్ల గూడెం రెండవ ఏఎన్ఎం ముతక్క (53) గత కొంతకాలంగా కిడ్నీతో బాధతో బాధపడుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు శనివారం రోజున కుదురుపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు వైద్యరశాఖ అధికారులు సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు